దిక్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
మంగళవారం, అక్టోబర్ 08, 2024 | సంపుటి - 20 | సంచిక 16 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

### ఉల్లి, టమాటా ధరల మోత



2లో

హైదరాబాద్ : సామాన్య జనాలకు కూరగాయల ధరలు షాకిస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న దిక్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

# తుదిదశకు మావో తీవ్రవాదం

## తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం

### గరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం

### మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా



న్యూఢిల్లీ : దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగి పోయారని అమిత్ షా పేర్కొన్నారు. 2లో



### ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ

### ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు

మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టి నట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపు నిచ్చారు.

# రుణమాఫీపై ప్రధాని మరోమారు విమర్శలు

### వివరాలతో లేక రాసిన సిఎం రేవంత్ రెడ్డి

### రైతుల పట్ల మా చిత్తశుద్ధి ఏమిటో నిరూపించాం

### రైతు సంక్షేమానికి కలసి రావాలని ప్రధానికి వినతి



**తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ..సిఎం రేవంత్ రెడ్డి వివరణాత్మక లేఖను రాసారు. 9 నెలలుగా తెలంగాణలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు.**

హైదరాబాద్ : గత కొన్ని రోజులుగా తెలంగాణతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతున్నారు. అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతుందని విమర్శలు చేస్తున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా మహారాష్ట్రలో కూడా ఇదే విధమైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ప్రధానమంత్రి చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ లేఖ రాశారు. 2లో

# మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా



## ప్రభుత్వానికి వ్యక్తిగత ఎజెండా లేదు

### చెరువుల, నాలాల ఆక్రమనలు తొలగించాల్సిందే


### గత పదేళ్లలో నగరం చుట్టూ చెరువుల ఆక్రమణలు

### మూసీ సుందరకీరణలో పేదలకు న్యాయం చేస్తున్నాం

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

హైదరాబాద్ : తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు.

మిగతా 2లో



## మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

### అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుకు ప్రధాని హామీ

### ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు

న్యూఢిల్లీ : మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, 2లో

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ





### రెండు రాష్ట్రాల్లో నేడు ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో 2లో

## కులగణన కొత్త రాజకీయ ట్రెండ్

### ఆర్థిక స్థితిని వదిలి కులాల కుంపట్లు

### ఇదే బాటలో ప్రశాంత్ కిశోర్ అడుగులు



# సద్దుల బతుకమ్మ, దసరాలకు ప్రత్యేక బస్సులు

### సొంతూళ్లకు చేరే వారికి సహకరించాలి

### పోలీస్, రవాణాశాఖ అధికారులతో సజ్జన్నార్



హైదరాబాద్ : సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికులను క్షేమంగా సొంతూళ్లకు చేర్చేందుకు టీజీఎస్ ఆర్టీసీకి సహకరించాలని పోలీస్, రవాణా శాఖల అధికారులను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. గత దసరాతో పోల్చితే ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు వల్ల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని, గతంలో మాదిరిగానే సహాయసహకారాలు అందించాలని ఆయన కోరారు. సరా ఆపరేషన్స్‌పై హైదరాబాద్ లోని బస్ భవన్ లో సోమవారం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన పోలీస్, రవాణా శాఖ అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.

మిగతా 2లో

# తుదిదశకు మావో తీవ్రవాదం

మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు.హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు. ÷ానీ ప్రభుత్వ ఫలాలు గిరిజనులు, ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా మండిపడ్డారు. రహదారులు, టవర్లు, చివరకు విద్య, వైద్యం సైతం వీరికి చేరనివ్వడం లేదన్నారు. అయితే గత కొన్నేళ్లుగా మావోయిస్టు సమస్యను ఎదుర్కొనే విషయంలో మోదీ సర్కార్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. 2022లో తొలి సారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోదయిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు. మావోయిస్టుల సమస్యను అధిగమించేందుకు బహుముఖ వ్యూహాన్ని సైతం అమలు చేస్తున్నామన్నారు. దీంతో ఈ సమస్యను చాలా సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు సైతం చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. ఇక ఎన్‌కౌంటర్‌లలో గాయపడిన భద్రత బలగాలను త్వరితగతిన వైద్య చికిత్స అందించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగిస్తున్నామని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచేయి సాధించామని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతోపాటు డీజీపీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే జార్ఖండ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మరోవైపు భవిష్యత్తులో వామపక్ష తీవ్రవాదం దేశానికి ముప్పుగా పరిణమిస్తుందని కేంద్రంలోని మోదీ సర్కార్ భావిస్తుంది. ఆ క్రమంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో దశాబ్దాల క్రితం నేపాల్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు పశుపతి టూ తిరుపతి కారిడార్ ఏర్పాటు చేసేందుకు మావోయిస్టులు ఉపక్రమించారు. అయితే దీనిని సైతం మోదీ సర్కార్ ధ్వంసం చేసిన విషయాన్ని ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు మావోయిస్టులు వార్షికోత్సవాలు జరపాలంటూ కేడర్‌కు పిలుపు నిచ్చింది. అలాంటి వేళ.. ఛత్తీస్‌గఢ్‌లో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 35 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రాల్లోకి వెళ్లకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకున్నాయి. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. ఇక దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టిన సంగతి తెలిసిందే.

## దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

ఇందులో ముఖ్యంగా టమాటా కొండెక్కి కూర్చుంది. మార్కెట్‌లో టమాటా ధర రూ.100 పలుకుంది. హోల్‌సేల్ మార్కెట్లు, మండీలలో టమాటా రూ.80 నుంచి రూ.90 వరకు ఉంది. ఇక, ఉల్లిగడ్డ ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో ఉల్లి ధర రూ.80కి చేరింది. అలాగే, కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పున మార్కెట్లలో విక్రయిస్తున్నారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతోనే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. సామాన్య ప్రజలు మాత్రం..కూరగాయల ధరలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాల ప్రభావంతో టమాట ధరలు భారీగా పెరుగుతున్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30 పలికిన ధర ఇప్పుడు రూ.100కు చేరువవుతోంది. ప్రస్తుతం రైతుబజార్లు, హోల్‌సేల్‌లో కిలో టమాట ధర రూ.60–80 ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో రూ.100కు చేరువైంది. డిమాండ్‌కు సరిపడా టమాట రాకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమాట పంట దెబ్బతిందని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని పేర్కొంటున్నారు. సాధారణంగా ఈ సమయంలో టమాట ధరలు తగ్గి.. వేసవిలో పెరుగుతాయి. వర్ష ప్రభావంతో ప్రస్తుతం ధరలు పెరిగాయని, కొత్త పంట చేతికొచ్చే వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఉల్లి ధర సైతం భారీగా పెరిగింది. రైతుబజార్లలో కిలో రూ.50 చొప్పున విక్రయిస్తుండగా.. రిటైల్, ఇతర మార్కెట్లలో రూ.60–70కి తగ్గడంలేదు. రిటైల్‌మార్కెట్లలో కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పున విక్రయిస్తున్నారు.

## కులగణన
## కొత్త రాజకీయ ట్రెండ్

పాట్నా : అన్ని పార్టీలు కులగణనే ఆధారం చేసుకుని రాజకీయాలు నెరపుతున్నాయి. దేశంలో కులాల కుంపట్లు రగిల్చి రాజకీయం చేయాలన్నదే అన్ని పార్టీల ఆలోచన. ఈ విషయంలో బిజెపి మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారు. కులాల చిచ్చుతో దేశంలో ఐక్యత దెబ్బతింటుందని బిజెపి హెచ్చరి స్తున్నది. అయినా ఇప్పుడు కులాల ఆధారంగా వారి జీవనస్థితిగతులను, ఆర్థిక స్థితిగుతులను లెక్క వేయలేం. నిజానికి ఆర్థిక స్థితిగతులు ఆధారంగాగణన జరగాలి. పేదలు, అత్యంత పేదలను గుర్తించాలి. అలా గుర్తించి వారిని పైకి తీసుకుని వచ్చేలా ప్రణాళికలు చేయాలి. కానీ ఏ రాజకీయ పార్టీ ఇందుకు సిద్దంగా లేదు. ఇలా చేస్తే ఓట్లు రావని వారి గట్టి నమ్మకం. అందుకే కాంగ్రెస్ కులగణనపై ఆధారపడి రాజకీయాలు చేస్తోంది. నితీశ్ కుమార్ కూడా ఇదే మూసధోరణిలో పోతున్నారు. కులగణను చేపట్టాలని ఆయన ఇంతకు ముందే నిర్ణయించారు. కొత్తగా జన్ సురాజ్ పార్టీ ప్రకటించిన ప్రశాంత్ కిశోర్ కూడా దీనినే నమ్ముకున్నారు. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. ప్రజాకర్షణవ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక పక్రియల విషయంలో 'జన్ సురాజ్' అనుసరించ బోయే విధానం భిన్నంగా ఉంటుందని ప్రకటించారు. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేడ్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, వంటి నిర్ణయాలు ప్రకటించారు. ఇలాంటి విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం. ఎందుకంటే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ఉద్యమ సమయంలో ప్రకటించి, ప్రజలను మోసం చేసిన కెసిఆర్‌ను చూశాం. అలా దళితులు, అణగారిన వర్గాలను ఆకట్టుకునే క్రమంలో తాయిలాలు ఇస్తున్నారు. ఇప్పుడు కులగణన కూడా ఇలాంటిదే. దీనిని చేపట్టి ఏం చేస్తారన్నది చెప్పడం లేదు. మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ ఇచ్చారు. ఇదంతా ఓట్ల రాజకీయమన్నది వేరుగా చెప్పిల్సిన పనిలేదు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు తేగలనని కొన్ని లెక్కలు చూపారు. ఇది సహజంగానే కొందరికి బాగా నచ్చుడంతో కరెక్ట్ అని అంటున్నారు. ఇప్పటికైతే ఆయన చుట్టూచేరిన వారు కూడా దీనిని నమ్ముతున్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జన్‌సురాజ్ పార్టీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని నమ్మ బలుకుతున్నారు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ఉన్న పార్టీల మీద కొంత అసంతృప్తి, వ్యతిరేకత ఉంటుంది. అలా బీహార్‌లోనూ పరిస్థితులు ఉన్నాయి. అయితే పికె అధికారంలోకి రావడం అంత సులువు అని చెప్పడానికి లేదు.

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది. మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల పక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదీకూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలున్నాయని స్పష్టం చేశాయి. లేకుంటే రాష్ట్రంలో హాంగ్ ప్రభుత్వం కొలువు తీరే అవకాశముందని పేర్కొంది. ఇక హర్యానాలో సైతం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో అంటే.. అక్టోబర్ 5న జరిగాయి. ఈ ఎన్నికల్లో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదయింది. గతంలో హర్యానాలో వరుసగా జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. అయితే ఈ సారి ఎగ్జిట్ పోల్స్ మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుందని స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ.. అదే జరిగితే మాత్రం రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంటామని బీజేపీ అగ్రనేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరి హర్యానా ఓటరు ఎవరి పట్టం కట్టేది.. బీజేపీకా? లేకుంటే కాంగ్రెస్ పార్టీకా? అనేది మంగళవారం సాయంత్రం నాటికి తెలిపోనుందన్నది సుస్పష్టం. ఈ ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు నగరా మోగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశముందని సమాచారం.

## రుణమాఫీపై ప్రధాని మరోమారు విమర్శలు

కాంగ్రెస్ గ్యారెంటీలు అంటే గోల్డెన్ గ్యారెంటీలుగా ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రధానికి వివరించారు. ఆ వివరాలను ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్టు చేశారు.ల్గ÷తులను కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో నిలువునా మోసం చేసిందన్న ప్రధానమంత్రి విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం 22,22,067 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో 17,869.22 కోట్లు రూపాయలు వేసినట్టు గుర్తు చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం ఉన్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. వారి త్వరలోనే రుణమాఫీ చేయబోతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో హామీ అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. రుణమాఫీ విషయంలో కూడా కట్టుబడి మొదటి విడత రుణమాఫీని జులై 18న చేసినట్టు పేర్కొన్నారు. మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో 6034.97కోట్ల రూపాయలను వేశామని తెలిపారు. రెండో విడత కింద 6190.01 కోట్లు జమ చేశామని వివరించారు. ఆగస్టు 15న మూడో విడత 5644.24 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. అంకిత భావంతో వాళ్లకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని తెలిపారు. వారిపై అప్పుల ఒత్తిడి లేకుండా చేయడమే ధ్యేయంగా పాలసీలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు కావాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇద్దరం కలిసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే ప్రయత్నాలు చేద్దామని పిలుపునిచ్చారు. తాము రైతులకు ఏం చేశామో అన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. అవే తమ చిత్తశుద్ధిని తెలియజేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రలో శనివారం జరిగిన ఒక బహిరంగ సభలో మీరు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, దాని అమలు కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని అన్నారు. మీ ప్రకటన నాకు చాలా బాధ కలిగించింది. అది వాస్తవ విరుద్ధంగా ఉంది. మీకు పూర్తి నిజాలను గణాంకాలు సహా వివరిస్తున్నానను అని వెల్లడించారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించి, అప్పుల ఒత్తిడి లేకుండా వారు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలలో కీలక భూమిక పోషించేందుకు దోహదపడుతుందని నమ్ముతున్నాను. రూ.రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలను ప్రభుత్వం జమ చేస్తుంది. కష్టజీవులైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిర్ణీత కాలపరిమితితో పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లను కేటాయించింది. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు వెచ్చించేందుకు సిద్ధమయింది. రైతుల సంక్షేమానికే మా ప్రాధాన్యం. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ఇద్దరం కలిసి అడుగులు వేద్దాం. రుణమాఫీకి సంబంధించిన అధికారిక సమాచారం మా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంది. మా పారదర్శకతను తెలియజేసేందుకు ఈ వివరాలు మీకు పంపుతున్నాను. రైతుల అభ్యున్నతికి మేం చేస్తున్న ప్రయత్నాలు మా చిత్తశుద్ధిని చాటుతున్నాయని బలంగా నమ్ముతున్నాను. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వడంలో మా కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు మీ సహకారం, మార్గదర్శకత్వం కావాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా

హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు.ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అన్నారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం అని భట్టి వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉందని భట్టి వివరించారు. ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలి. మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశాం. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవి.. వాళ్లు మార్చుకున్నారు. ఇతర దేశాలు నదులను ఆస్తులుగా మార్చుకున్నాయి. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారు? మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు మాకు తెలియజేయాలి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించం. ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నాం. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను ఇస్తున్నాం. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రతిపక్షాలు సలహాలు ఇవ్వాలి. పరిపాలనలో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని భట్టి అన్నారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయని అన్నారు. చెరువుల అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు. లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళ్తుందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలపై మండిపడుతున్నారు.ఈ క్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

## మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశర చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అడ్డు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు. ఈసందర్భంగా ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశంలో పెట్టబడులు పెంచేందుకు భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. వీరిద్దరూ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు.

## సద్దుల బతుకమ్మ, దసరాలకు ప్రత్యేక బస్సులు

సంస్థ వృద్ధిలో పోలీస్, రవాణా శాఖల పాత్ర కూడా ఉందని అన్నారు. పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని చెప్పారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తే తలెత్తే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంతో రద్దీ దృష్ట్యా గత ఏడాదితో పోల్చితే అదనంగా 600 స్పెషల్ సర్వీసులను తిప్పాలని నిర్ణయించింది. ఈ నెల 9 నుంచి 12 తేది వరకు అధిక రద్దీ ఉండే అవకాశముండటంతో.. ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతోంది. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బొరబండ, శంషాబాద్ లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమించాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. ప్రయాణికులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా వలంటీర్లనూ నియమించాం.' అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ఎ÷–లాన్ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జేబీఎస్ నుంచి 1602, ఎల్బీనగర్ నుంచి 1193, ఉప్పల్ నుంచి 585, ఆరాంఘర్ నుంచి 451 అదనపు బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. తిరుగు ప్రయాణం రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 13, 14 వ తేదిల్లోనూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ బిణబసబిఇశిబీబ.తిని లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040–69440000, 040–23450033ను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులు సమయాన్ని వృథా చేసుకోకుండా బస్సుల కదలికలను గుర్తించేందకు గమ్యం ట్రాకింగ్ యాప్ ను వినియోగించుకోవాలన్నారు. హైదరాబాద్ సిటీ అదనపు కమిషనర్(ట్రాఫిక్) విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. పండుగ వేళల్లో టీజీఎస్‌ఆర్టీసీకి తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా సొంతూళ్లకు చేర్చడానికి టీజీఎస్‌ఆర్టీసీతో సమన్వయంగా పని చేస్తామని చెప్పారు. సమన్వయ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డేవిస్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, అశోక్ కుమార్, రాచకొండ ట్రాఫిక్ డీసీపీలు శ్రీనివాసులు, మనోహర్, ట్రాఫిక్ అదనపు డీసీపీలు వీరన్న, ఎండీ మాజిద్, రవాణా శాఖలకు చెందిన ఆర్టీఏలు వాణి, పురుషోత్తం రెడ్డి, సుభాష్ సి రెడ్డితో పాటు టీజీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్‌ఎంలు శ్రీలత, వరప్రసాద్, కేఎస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె
### రేవంత్ పాలన తీరుపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్ : మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె అన్న చందంగా రేవంత్ పాలన సాగుతోంది. కెటిఆర్ఎ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ రెడ్డి పరిపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏ ఒక్క వర్గానికి కూడా ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం అందలేదు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ సర్కార్ పరిపాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలె అన్నట్టునది రేవంత్ వైఖరి అని కేటీఆర్ విమర్శించారు. తెల్లారి లేస్తే బీద అరుపులు. రాష్ట్రం అప్పుల పాలైంది అని, డబ్బులు లేవని. మరొకవైపు మూసీ పేరిట ఈ లక్ష యాభై వేల కోట్ల సోకులు, ఆర్భాటం ఎవరికోసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా రేవంత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేటీఆర్ మరోసారి గుర్తు చేశారు.

# ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

**రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి - ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**






**పెద్దపల్లి అక్టోబర్ -07: (ది క్రైమ్ న్యూస్):**జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పక్కా కార్యచరణతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు కార్పొరేషన్ పరిధిలో మనకు వచ్చిన ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, దరఖాస్తుదారులను నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సమాచారం సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్.ఎఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లే ఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, అక్టోబర్-07: (ది క్రైమ్ న్యూస్)** ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామ్ ప్రసాద్ లాల్,అరుణశ్రీ తో కలిసి కలిసి పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (14 ) దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామం సబ్-స్టేషన్ ఏరియా కు చెందిన కే.పరమేష్ పెద్దపల్లి ప్రగతి నగర్ ఏరియా బజాజ్ షోరూం ముందర ఒక పిచ్చి యువతీ ఉంటుందని, ఆమె ను పిచ్చి ఆసుపత్రి తరలించి చికిత్స అందించాలని, మిగిలిన అడుక్కునే వారిని కట్టడి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎల్లంపల్లి స్టేజ్ 2 ఫేస్ 1 లో భాగమైన నంది మేడారం పంప్ హౌస్ లో 9 సంవత్సరాల టెక్నికల్ సిబ్బంది గా పనిచేస్తున్న 9 సిబ్బంది తమకు కనీస నిలబెతనంతో కూడిన భద్రత కల్పించి రెగ్యులర్ డ్యూటీలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఇరిగేషన్ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జగిత్యాల జిల్లా నివాసి అయిన ఎం.సత్యవతి ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి శివారులోని సర్వే నెంబర్



194ఆ/12/1 లో ఉన్న 8 గుంటల తన తల్లి మరణించిన తర్వాత విరాసత్తు పెట్టుకోగా 6 గుంటలు మాత్రమే తన పేరు మీద నమోదు అయిందని, మిగిలిన 2 గుంటలు కూడా తన పేరుపై నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ధర్మారం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా నివాసి ఏ.ప్రసాద్ తన పేరు మీద, భార్య పేరు మీద మొత్తం 1,86,541 రూపాయల క్రాప్ లోన్ ఉందని, ఆధార్ పేరు, బ్యాంకు ఖాతా పేరు వేరుగా ఉన్నాయనే కారణంతో పంట రుణమాఫీ ఆపారని, కానీ పేర్లలో ఎలాంటి స్పెల్లింగ్ మిస్టేక్స్ లేవని , అన్ని డాక్యుమెంట్లలో ఒకే విధంగా పేరు ఇంటి పేరు సరిగ్గా ఉన్నాయని, దయచేసి తమ సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట పంచాయతీ సిబ్బంది పస్తులుండాలా?

**తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలి - మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి - గ్రామపంచాయతీ యూనియన్ వర్కింగ్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ పెద్దపల్లి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ వర్కింగ్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు విడుదల చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాల్లో విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న పంచాయతీ సిబ్బంది సినియార్టిని గుర్తించి వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ పనికి భద్రత, శ్రమకు తగిన వేతనం, ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదని అన్నారు. ఇస్తున్నదే అతితక్కువ వేతనాలు, అవి కూడ నెలల తరబడి చెల్లించక పోవడంతో కార్మికులు అప్పుల పాలై అనేక ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమైన దసర పండుగ పూట కూడా పంచాయతీ కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగించి మల్టీపర్పస్ వర్కర్ పేరుతో కేటగిరీలన్నింటిని రద్దు చేసిందని. ఆనాటి నుండి నేటి వరకు మల్టీపర్పస్ వర్కర్ పంచాయతీ కార్మికులు అన్ని రకాల పనులు చేయడం వల్ల ఆ



పనులలో నైపుణ్యం లేక పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణించారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించక పోవడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్ పేరుతో కేటగిరీలన్నింటిని రద్దు చేయడంతో చదువు, అర్హత, సీనియార్టి ఉన్న కలం పట్టిన కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని అన్నారు. వెంటనే కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించా లని పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఇరుగురాల లచ్చయ్య,తీట్ల శ్రీనివాస్, జంగవెల్లి నరేష్, లక్ష్మణ్, అశోక్,ఆకుల రాజయ్య, ప్రేమ్ కుమార్, పైడిపల్లి నాగయ్య, నరేష్, శంకర్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబాల సంఖ్య నిర్ధారణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

**- ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్టు వివరాలు పక్కాగా నమోదు చేయాలి - ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పై రివ్యూ నిర్వహించిన సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్**

**పెద్దపల్లి అక్టోబర్ -07: (ది క్రైమ్ న్యూస్)** రాష్ట్రంలో ఉన్న కుటుంబాల సంఖ్యను నిర్ధారించు కునేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ సర్వే చేపట్టిందని, పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను రాష్ట్రం అంతా ఈ సర్వే జరుగుతుందని సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ అన్నారు.సోమవారం సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాంతాలు, పైలెట్ ప్రాజెక్టు సర్వే నిర్వహణకు రూపొందించిన బృందాలు, ఇప్పటివరకు చేసిన సర్వే వివరాలు, ఎదురవుతున్న సవాళ్లు మొదలగు అంశాలను సీఎం ఓ.ఎస్.డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు క్రింద పెద్దపల్లి ఎంపిక చేసిన ప్రాంతాల్లో 1127 కుటుంబాలు ఉంటాయనే ప్రభుత్వ రికార్డులు ఉంటే, 1700 కుటుంబాలు ఉంటాయని జిల్లా యంత్రాంగం భావిస్తే , చివరికి 2047 కుటుంబాల వివరాలను సర్వే ద్వారా వివరాలు స్వీకరించడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు సర్వే లో కుటుంబంలో కొంతమంది సభ్యుల ఫోటో లేకపోయినప్పటికీ వివరాలు సేకరించాలని, ఫ్యామిలీ ఫోటో తప్పనిసరి కాదు అని, ఒక సభ్యుడు ఒకే కుటుంబంలో చోటు లభించేలా చూడాలని అన్నారు. ఒక కుటుంబ సభ్యుల ఫోటోలు మరో కుటుంబానికి పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కట్టుదిట్టంగా జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డి.పి. ఓ.వీర భూచయ్య , జడ్పీ సీఈవో, పెద్దపల్లి ఆర్. డి. ఓ. గంగయ్య , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత

## సింగరేణి జీఎం సూర్యనారాయణ





**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** కాలనీలోని సింగరేణి సెక్టార్.3 డిస్పెన్సరీ (ఆసుపత్రిలో) రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ సోమవారం 10 పడకల క్యాజువాలిటి బ్లాక్ ను ప్రారంభోత్సవం చేశారు. ఉదయం ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డా.మహిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్యాజువాలిటీ బ్లాక్ ను లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేవుడు ప్రాణమిస్తే, దాన్ని కాపాడేది వైద్యులే అన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులపట్ల వైద్య సిబ్బంది అనుసరించే విధానం 50% వ్యాధుల నుండి రోగులకు ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంస్థ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ తీసుకున్న నిర్ణయం మేరకు, ఇక్కడికి 10 కిలోమీటర్ల దూరంలో ఏరియా ఆసుపత్రి ఉన్నప్పటికీని, కాలనిలో ఉంటున్న కార్మిక కుటుంబాలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఇక్కడి డిస్పెన్సరిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అదునాతన వైద్య పరికరాల ఏర్పాటుతో నూతనంగా 10 పడకలతో క్యాజువాలిటీ బ్లాక్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అలాగే విశిష్ట అతిదిగా పాల్గొన్న గోదావరిఖని ఏరియా ఆసుపత్రి ఏసిఏంఓ డా. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ. అత్యవసర వైద్య సేవల కోసం ఏరియా హాస్పిటల్ గోదావరిఖని కి వచ్చే అవసరాన్ని తగ్గిస్తూ అన్నీ సదుపాయాలతో క్యాజువాలిటీ బ్లాక్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంస్థ సీఎండి బలరామ్ బాధ్యతలు తీసుకున్న తరువాత వైద్య సదుపాయాలు మెరుగుపరచడం కోరకు అన్నీ ఆసుపత్రులలో అధునాతన పరికరరాలు, సదుపాయాలు కల్పించడం కోరకు దృష్టి సారించారన్నారు. తదనంతరం నూతనంగా ఆధునికరించిన ఫిజియేథెరిపి సెంటర్ ను కూడా జీఎం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జి. రవీందర్, సిఏంఓఏఐ ప్రతినిధి సుగుణాకర్, డిజిఎం (పర్సనల్) %ఉ% ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డా.వెంకటేశ్వర్లు, డా.చంద్ర శేఖర్, ప్యారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు కోయ శ్రీ హర్ష

**ఆర్చరీ క్రీడాకారిణి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి, అక్టోబర్-07:( ది క్రైమ్ న్యూస్) :** జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తన చాంబర్ లో ప్రతిభా వంతురాలైన ఆర్చరీ క్రీడాకారిణి జి.అర్చనకు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ గ్రామానికి చెందిన కుమారి జి.అర్చన గత సంవత్సరం జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి క్రీడల కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించడం జరిగింది. ఈ విద్యార్థిని ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందివిద్యార్థిని దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్షా 25 వేల 328 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, తదితరులు పాల్గోన్నారు.

# దుర్గామాత పూజల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




**కూకట్ పల్లి అక్టోబర్ 07 (ది క్రైమ్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రగతినగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కోడిచెర్ల వినోద్ కుమార్, నాని, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అమ్మవారి ప్రత్యేక పూజలలో అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ అమ్మ వారి కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, అడబాల, షణ్ముఖ, మండలి అనిల్, పులగం సుబ్బు, బిజెపి నాయకులు గున్నాల వినోద్, జి. వినోద్, సూరిబాబు, శ్రీను, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మోడీ తిరోగమన నిర్ణయాలు!

దేశంలో తిరోగమన రాజకీయాలను మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ గురివింద సామెతలా..తన తప్పులను పక్కన పెట్టి ఎదుటి పక్షాలను విమర్శిస్తూ పోతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రజలను విడిచి పాలన సాగిస్తున్న ఏకైక పార్టీకి మోడీ నాయకత్వం వహిస్తున్నారు. అయితే తమకుతాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నామని, మంచి పాలన అందిస్తున్నామని చంకలు గుద్దుకుంటున్నారు. ధరల పెరుగుదుల, రూపాయి విలువ పడిపోవడం, పెట్రో ధరలు పెరగడం, బంగారం ధరలు పెరగడం, సిమెంట్ ధరలు పెరగడం, కూరగాయల ధరలు పెరగడం, నిత్యాసవర ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణాలు అందుబాటులో లేకపోవడం వంటివన్నీ మోడీ సాధించిన విజయాలుగా చెప్పుకోవాలి. ఇవన్నీ మరచి తెలంగాణలో రుణమాఫీ కాలేదని ఆరోపణలు చేయడం దారుణం కాక మరోటి కాదు. కరోనాలో లక్షల మంది చనిపోతే పట్టించుకోని దౌర్భాగ్యం చూశాం. చనిపో యిన కుటుంబాల లెక్కలను తక్కువ చేసిన వైనం చూశాం. మోడీ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగం పెరుగు తోంది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉన్న పరిశ్రమలను తెగనమ్ముతున్నారు. రూపాయి విలువ పడి పోవడంతో అంతర్జాతీయంగా మారకం ధరలు పెరిగాయి. వంటనూనెల ధరలు పెరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమ్యలే తప్ప పరిష్కార మార్గాలు కనపించడం లేదు. అందుకే మోడీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏదో చేస్తార్న భ్రమలు తొలగిపోతున్నాయి. పదేళ్లలో చేయలేని వారు మరో ఐదేళ్లలో చేస్తారన్న ఆశలు లేవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. జిఎస్టీ భారం అంతా ఇంతా అని చెప్పడానికి లేదు. కాబూలీవాలా లాగా నెలకు ఎంత జిఎస్టీ వసూళ్లు పెరిగాయన్న లెక్కలు చూసుకుని మురిసి పోతున్నారు. జిఎస్టీ భారం తలకు మించి కావడంతో దానిని కట్టకుండా ఎగవేద్దామన్న ధోరణిలో వ్యాపారాలు సాగుతున్నాయి. అందుకే ఏదైనా వస్తువుతు  కొనుగోలు చేస్తే జిఎస్టీతోనా...లేకుండానా అని వ్యాపారులు అడుగుతున్నారు. దీనిని గుర్తించకుండా గుడ్డిగా జిఎస్టీ అమలు చేస్తున్న తీరు ఆక్షేపణీయం. అందుకే మోడీ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాల కారనంగా ప్రజలు ప్రత్యమ్నాయం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుంటోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇవ్వడం వెనక ప్రజల్లో ఉన్న ఆగ్రహావేశాలు గుర్తించడం లేదు. ఇప్పుడు హర్యానా,కాశ్మీర్‌లలో కూడా బిజెపి వ్యతిరేకత కానవస్తోంది. బీహార్‌లో కండువాలు మారుస్తున్న నితీశ్ కుమార్ తీరుపైనా వ్యతిరేకత పెరుగుతోంది. మహారాష్ట్రలోనూ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ప్రజలు హిందుత్వ ఒక్కటే కోరుకోవడం లేదు. దానితో పాటు బతకాడానికి అవసరమైన పరిస్థితులు కావాలని చూస్తున్నారు. అవన్నీ లేనప్పుడు హిందుత్వ అన్నం పెట్టదని పాలకులు గుర్తించాలి. ఇవన్నీ ఆసరాగా చేసుకుని విపక్షాలు ఏకమవుతున్నాయి. అలాగే ఒక్కో రాష్ట్రంలో ఉన్న పార్టీలకు తోడు కొత్త పార్టీలు పుట్టుకుని వస్తున్నాయి. బీహారా రాజకీయాలను తీసుకుంటే అక్కడ నితీశ్‌తో కలసి అధికారంలో ఉన్న బిజెపి పెద్దగా ఏమీ చేయలేకపోతున్నది. దీంతో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీతో ఆశలు కల్పిస్తున్నారు. ప్రచారకర్తగా, సలహాదారుగా ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసం తో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉందని ప్రకటించుకున్నారు. ఇదంతా ఓ రకంగా చెప్పాలంటే నితీశ్, బిజెపి కూటమి వైఫల్యమనే చెప్పాలి. ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. అంటే ప్రజలు మద్యాన్ని కోరుకుంటున్నారు కానీ, నిషేధం కాదని గ్రహించాడు. ఓట్ల కోసం ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు అందరూ అవలంబిస్తున్నారు. బిహార్‌లో మద్యనిషేధం అమలు మీద భిన్నాభి ప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటు న్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు. బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని విమర్శలు సైతం పీకే చేశారు. అంటే బీహార్‌కు పెద్దగా కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నది గమనించవచ్చు. అలా ఏ ఇతర రాష్ట్రానికి కూడా పెద్దగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణకు దమ్మిడీ ఇవ్వడం లేదు కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కర్నాటకలో అక్రమాలకు పాల్పడి అధికారం కోల్పోయాక ఇప్పుడు అక్కడ మళ్లీ అధికారం కోసం కుత్సిత రాజకీయాలు మొదలు పెట్టారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఎంతోకాలం సహించరు.  ప్రజలకు మేలు చేయని నిర్ణయాలను స్వాగతించరని మోడీ ద్వయం ఎంత త్వరగా గుర్తిస్తే..దేశానికి అంత మంచిది.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**కల్పవృక్ష వాహన సేవలో దర్శనమిచ్చిన శ్రీవారు**

**మాడవీధుల్లో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు**

**నేటి గరుడోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేసిన టిడిడి**

తిరుమల : కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన  సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. రాత్రి స్వామివారికి సర్వభూపాల వాహనసేవ జరగనుంది. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులు వాహన సేవలను తిలకించి భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.  తిరువీధులు భక్తులతో నిండిపోయి. గోవింత నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తిరుమల శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.  మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా.. శ్రీవారికి ఘనంగా నిర్వహించే గరుడ వాహనసేవ మంగళవారం  సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11గంటల వరకు జరగనుంది. ఈ గరుడ వాహన సేవ కోసం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గరుడసేవను తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసులు, టీటీడీ భద్రతాధికారులతో కలిసి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా.. నేటి అర్ధరాత్రి నుంచి కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాలను నిషేధించటంతో పాటు, కొండ కింద అలిపిరి దగ్గర వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ సేవకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. మాడవీధుల గ్యాలరీ రెండు లక్షల మంది భక్తులు వాహనసేవను తిలకించేందుకు వీలు ఉందని చెప్పారు. క్యూలైన్ల నుంచి మాడవీధుల కూడలికి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. అలాగే.. గరుడ సేవను తిలకించేందుకు మాడవీధుల్లో బయట ఉన్న భక్తులకు టీవీ స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీవారి గరుడ సేవకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని  తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు.  ఐదు వేల మంది పోలీసు బలగాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గరుడ సేవ రోజున మూడున్నర లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. సీసీ కెమెరా నిఘాలో తిరుమల మొత్తం మానిటరింగ్ చేస్తామన్నారు. మరోవైపు.. తిరుమలలో ఎనిమిది వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సదుపాయం ఉందని, మిగతా వాహనాలను తిరుపతిలో ఏర్పాటు చేసిన ఐదు హోల్డింగ్స్ పాయింట్స్‌లో పార్కింగ్ చేసుకొని.. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు రావాలని ఎస్పీ సుబ్బారాయుడు సూచించారు.

## పెరుగుతున్న సిమెంట్ ధరలు



### నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం

న్యూఢిల్లీ : దేశంలో ఇప్పుడంతా ధరల సీజన్ నడుస్తోంది. ఏ వస్తువైనా పెరగడమే తప్ప దిగిరావడం లేదు. ఇప్పుడు ఉల్లిపాయ, టమాటా మొదలు సిమెంట్ ధరలు కూడా పెరుగుతున్నాయి. కూరగాయ లకేనా..మాకు లేదా అంటూ సిమెంట్ కంపెనీలు ధరలు పెంచేస్తున్నాయి. నిర్మాణ కార్యక్రమాలు పెరగడంతో, సిమెంట్‌కు డిమాండ్ పెరిగి, సిమెంట్ ధరలు కూడా పెరిగాయి. ఈ ఏడాది, నైరుతి రుతపవనాల వల్ల దేశవ్యాప్తంగా మంచి వర్షాలు కురిశాయి. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టాయి. ఆ ప్రత్యక్ష ప్రభావం నిర్మాణ కార్యకలాపాలపై పడింది. సాధారణంగానే వర్షాకాలంలో నిర్మాణ పనులు నిదానంగా సాగుతాయి. ఈ ఏడాది నైరుతి సీజన్‌లో వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల నిర్మాణాలు మరింత తగ్గి ..ఓ రకంగా చెప్పాలంటే ఆగిపోయాయి. ఇప్పుడు, మాన్‌సూన్ సీజన్  ముగియడంతో దేశంలో నిర్మాణ పనులు మళ్లీ ఊపందుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా నివాస గృహాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, అపార్ట్‌ మెంట్లు, రహదారులు, కర్మాగారాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వంటివి చురుగ్గా ప్రారంభమయ్యాయి. ఫలితంగా సిమెంట్‌కు డిమాండ్ బాగా పెరిగింది. డిమాండ్ పెరిగే సరికి, సిమెంట్ కంపెనీలు రేట్లను కూడా పెంచాయి. సిమెంట్ బస్తా ధర రూ. 10 నుంచి రూ. 30 వరకు పెరిగింది. పెరిగిన రేట్లు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. దీంతో, వ్యక్తిగత నివాసాల నిర్మాణం నుంచి భారీ ప్రాజెక్టుల వరకు నిర్మాణ వ్యయం పెరుగుతోంది. ఏ నిర్మాణంలోనైనా సిమెంట్‌ది కీలక పాత్ర. సిమెంటు ధర పెరగడంతో నిర్మాణ వ్యయం పెరిగే పరిస్థితి ప్రతి ఏటా కనిపిస్తోంది. వాస్తవానికి, వేసవి కాలంలో నిర్మాణ కార్యక్రమాలు పీక్ స్టేజ్‌లో జరుగుతుంటాయి. అయితే, ఈ సంవత్సరం వేసవిలో మన దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడం, దేశవ్యాప్తంగా ఎన్నికల హడావిడి, ఆ తర్వాత వర్షాకాలం ప్రారంభం కావడంతో దేశంలో కొన్ని నెలలపాటు నిర్మాణ కార్యకలాపాలు మందగించాయి. నిర్మాణ కార్యకలాపాలు స్తబ్ధుగా మారడంతో సిమెంట్ డిమాండ్ కూడా తగ్గింది. ఇది సిమెంట్ రేట్లపై ప్రభావం చూపింది. ఫలితంగా ఈ ఏడాది ప్రథమార్ధంలో సిమెంట్ బస్తా ధర పెంపును అన్ని కంపెనీలు వాయిదా వేశాయి. గత వారంలో, స్టాక్ మార్కెట్‌లో భారీ పతనంతో దాదాపు అన్ని సిమెంట్ కంపెనీలు దెబ్బతిన్నాయి. అన్ని సిమెంట్ షేర్లు శుక్రవారం నష్టాల్లో క్లోజ్ అయ్యాయి.  మార్కెట్ పరిస్థితులను బట్టి ఆయా పెట్టుబడి సాధనాల్లో రాబడి మారుతుంటుంది. దీంతో సిమెంట్ ధరలు పెరిగాయి. స్టాక్ మార్కెట్లలో మళ్లీ సిమెంట్ కంపెనీల షేర్లు పెరుగుతున్నాయి.

## జానీ మాస్టర్‌కు అత్యవసర బెయిల్


### రద్దు చేయాలంటూ పోలీసుల పిటిషన్

హైదరాబాద్ : అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు కోర్టును కోరనున్నారు. ఈ మేరకు రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. జానీ మాస్టర్ జాతీయ అవార్డు తీసుకునేందుకు ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్‌ను ఇటీవల కోర్టు మంజూరు చేసింది. ఆయనకు అవార్డును తాత్కాలికంగా నిలిపివేసిన దృష్ట్యా బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేయనున్నారు. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా జానీ మాస్టర్ ఎంపికయ్యారు. ఈ నెల 8న దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్య దర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యం లో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ ప్రకటించింది.



## శుభప్రదం.. శంఖనాదం

హిందువుల వేడుకలు, సంస్కారాలు, పూజలు, శుభ సందర్భాల్లో శంఖాన్ని పూరించడం అనాదిగా కొనసాగుతున్నది. దీనివల్ల దేవుడి ఆశీస్సులు అందుతాయని విశ్వసిస్తారు. శ్రీమహావిష్ణువు చేతిలో పాంచజన్యం అనే శంఖం ఉంటుంది. మహాభారత యుద్ధానికి ముందు శ్రీకృష్ణభగవానుడు పాంచజన్యాన్ని పూరిస్తాడు. అలా అధర్మం మీద యుద్ధం ప్రకటించడానికి శంఖం పూరించడం అనేది ఓ పదబంధంగా మారిపోయింది. ఇక ఆయుర్వేదం ప్రకారం శంఖాన్ని ఊదటం శరీరంలో వాత, కఫ దోషాలను సమతూకంలో ఉంచుతుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా ఇది మన శరీర శక్తిని సమన్వయపరుస్తుంది. దీంతోపాటు శంఖనాదం పరిసరాలను శుద్ధిచేస్తుంది. సానుకూల శక్తి తరంగాలను ఉత్పత్తి చేసి ప్రతికూలతలను తొలగిస్తుంది.



**ఆధ్యాత్మికం**

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట: పీఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి అక్టోబర్ 07 (ది క్రైమ్ న్యూస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్?సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతాన్నామని, ప్రజల సౌకర్యార్థం రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, కాలనీ వాసులకు ఉపశమనం లభించిందని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని గాంధీ అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎమ్.డి ఇబ్రహీం, రాంకీ పెరల్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# టియుఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కోకన్వీనర్‌గా అన్నం ప్రవీణ్

**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి సారథ్యంలో రాష్ట్ర నూతన కమిటీ 60 మందితో ఏర్పాటైన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ టీయూఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ టియుఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా నియమించిన టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమ సహచరులం దరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి అనునిత్యం కృషి చేసి, ఉద్యమ యువకులందరినీ టియుఎఫ్‌లో భాగస్వామ్యం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని అన్నం ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారులతోనే సాధ్యమైందని అన్నం ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగంగా, ఎటువంటి స్వప్రయోజనం లేకుండా నిస్వార్థంగా ముందుకు సాగి, కేసులకు జైళ్లకు సైతం వెనకడుగు వేయకుండా కీలక పాత్ర పోషించిన ఘనత తెలంగాణ ఉద్యమాకారులదని అన్నం ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులందరూ అన్నీ కోల్పోయి రాష్ట్రాన్ని సాధిస్తే, ఉద్యమకారుల, అమరవీరుల త్యాగాల పునాదుల మీద అధికారం చేపట్టిన కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా నష్ట పరిచి, నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి నిత్యం కృషి చేస్తానని అన్నం ప్రవీణ్ తెలిపారు.



# అంజన్న సేవలో ప్రణవ్..

**- ఆలయంలోని అంజనా విగ్రహానికి మకర తోరణం బహుకరణ - ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణవ్**

**- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు - రహదారి నిర్మాణానికి కృషి చేయాలని కోరిన గ్రామస్తులు,సానుకూలంగా స్పందించిన ప్రణవ్**

**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతుల పంటలు సమృద్ధిగా పండాలని అంజన్నను కోరుకున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారికి మకరతోరణాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చానని,తాను కూడా అంజన్న భక్తుడినేనని ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి మరల రావడం సంతోషాన్ని కలిగించిందని,రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాగారం నుండి ఎల్లంపల్లి వెళ్లే మట్టిరోడ్డు పూర్తిగా పాడైందని ఈ దారి పూర్తయితే తమ ప్రాంతానికి రహదారి సమస్యలు తప్పినట్టుగా అవుతాయని,దీన్ని దృష్టిలో ఉంచుకొని రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా గ్రామ ప్రజలు కోరగా,సానుకూలంగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో చెప్పినట్టుగా హుజురాబాద్ ప్రజల అభివృద్ధి



భాధ్యత నాదని,ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రణవ్ కు ఆశీర్వచనం అందజేశారు.

## పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే మా లక్ష్యం..

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి, అక్టోబర్ 07 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి పట్టణంలో రంగంపల్లి ప్రాంతంలోని 11వ వార్డులో టీ.ఎఫ్.ఐ.డి.సి ప్యాకేజీ -6 ద్వారా 91.50 లక్షల రూపాయల నిధులతో మరియు 8వ వార్డులో శివపురి కాలని రోడ్డు వద్ద 29 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శెంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సులబ్ కాంప్లెక్సలాను ప్రారంభించేది ఎప్పుడు..?

- కాంగ్రెస్ నాయకులు కాటం సత్యం, కండె పోశం మండిపాటు



రామగిరి(దిక్రైమ్ న్యూస్):- నిర్మాణం పూర్తయిన సులాబ్ కాంప్లెక్స్ లాను ప్రారంభించకుండా ఎందుకు కలాయపానా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం,రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం లు సింగరేణి అధికారులను ప్రశ్నించారు. ఆదివారం పన్నూర్ గ్రామ పరిధిలోని పన్నూర్ ఎక్స్ రోడ్డులో సింగరేణి ఆధ్వర్యంలో ఓసిపి- 1 2021 ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా అప్పటి తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ-తిరుపతి అభ్యర్థన మేరకు రెమిడేషన్ ప్లాన్ క్రింద నిర్మించిన సులాబ్ కాంప్లెక్స్ లను చూపుతూ వారు విలేకరుల సమావేశం నిర్వహించి మట్కాడుతూ.. గ్రామ పరిధిలో రెమిడీషన్ ప్లాన్ కింద మూడు సులాబ్ కాంప్లెక్స్ లను నిర్మాణానికి అంగీకరించి, టెండర్ ద్వారా నిర్మాణాలను సైతం పూర్తి చేసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ప్రారంభించడానికి సింగరేణి అధికారులు కాలయాపన చేస్తున్నారని దుయ్యాబట్టారు. నిర్మాణం పూర్తాయి నెలలు గడుస్తున్నా ప్రజాలా అవసరలా కొరకు నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ ల ప్రారంభోత్సవానికి సింగరేణి అధికారులకు ముహూర్తం కలిసి రావట్లేదాని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలపై సింగరేణి అధికారులు అవలంబిస్తున్న నాన్చుడు ధోరణికి ఇకనైనా స్వస్థి పలికాలాన్నారు. వెంటనే జీఏం ఎన్.సుధాకర్ రావు దృష్టి సారించి బాధ్యులైన సంబంధిత సివిల్ శాఖ అధికారులు అదేశించి అతి త్వరలో సులబ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తీసుకురావాలనీ ఈ సందర్భంగా వారు కోరారు.

# నాలా పై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ బండి రమేష్‌కు వినతి పత్రం అందజేత



**కూకట్ పల్లి అక్టోబర్ 07 (ది క్రైమ్ న్యూస్):** బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ నుంచి నవజీవన్ నగర్ కు వెళ్లే నాలా పై బ్రిడ్జి నిర్మించాల్సిందిగా కోరుతూ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి సోమవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. స్పందించిన బండి రమేష్ ప్రభుత్వం దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. నాయకులు లక్ష్మయ్య, రామ్మోహన్, పులి శ్రీకాంత్, పులి శివ, తదితరులు పాల్గొన్నారు.

# పునరావసం పోలీస్ బాధ్యత



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ది క్రైమ్ న్యూస్:** నిషేధిత మావోయిస్టు పార్టీ లో పనిచేస్తున్న వారు లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టులకు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను,పునరావాస సహాయాన్ని అందించే విధంగా పోలీస్ శాఖ తరపున బాధ్యత తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు,సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు సభ్యులకు రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు. చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లొంగిపోయిన వారి వివరాలు వెల్లడించారు.

## అతిధి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024-25 సంవత్సరానికి కంప్యూటరు సైన్స్, అప్లికేషన్స్ సబ్జెక్టు బోధించుటకు అతిథి అధ్యాపక (1-గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో సంబంధిత సబ్జెక్టులో ఓసి, బిసి అభ్యర్థులు 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పి హెచ్ డి, నెట్, సెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, విద్యా అర్హతల కాపీలతో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4.00 వరకు కళాశాల కర్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీ దరకాస్తూ చేసుకున్న అభ్యర్థులకు చెరవాణి ద్వారా తెలియజేయబడునని తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత..

**హుజురాబాద్ అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్) :** హుజురాబాద్ మండల పరిధిలో సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం విలువ 18,900/- కలిగిన ఆటో ను అదుపులో తీసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తిరుమల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.



## మహా అన్నదానం...



**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం లో మహంకాళి యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, కౌన్సిలర్ పొనగంటి సంపత్ - శ్రీలత ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, తాసిల్దార్ రమేష్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, పొనగంటి రాము దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మద్ది లావణ్య -సంపత్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లాభాల వాట చెల్లించేలా పోరాడుతాం...

– ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న సీఎం రేవంత్

– మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు వాటా చెల్లించే వరకు పోరాటం చేస్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సింగరేణి నికర లాభాల్లో 33శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు మద్దతుగా గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికుల సంక్షేమం కోసం నాటి నుంచి నేటి వరకు పోరాటాలు చేస్తూనే ఉన్నారన్నారు. ఈనాడు సైతం కార్మికులకు లాబాల్లో వాటా చెల్లించాలని నిరసన దీక్ష చేపట్టారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆందోళనలో ఉంటే కాంగ్రెస్సోళ్లు మాత్రం ఆనందంగా ఉన్నారని అన్నారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందోనే ఆయోమయంలో ఉన్నారని ఆయన వాపోయారు. ఈనాడు ప్రజలు చైతన్యవంతులై ఎమ్మెల్యేల ఇంటి వద్ద చావు డప్పు కొట్టే వరకు నాయకులు ఇదే రీతిలో పోతారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వాటాను ఖచ్చితంగా చెల్లించే వరకు పోరాటం ఆగేది లేదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నాడని, సీఎం అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉండాలని, కానీ ఈనాడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. పూటకో మాటతో మన సంస్కృతి మన బాషను ధ్వంసం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తే ఈనాడు పదేళ్ల కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర పరువును మంటగలిపారాని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల గురించి ఆలోచన చేయాలని, కార్మికులకు రావాల్సిన లాభాల్లో వాటాను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐక్యతతోనే గీత కార్మికుల సమస్యల పరిష్కారం



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** ఐక్యత తోనే గీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని వికాస్ పాఠశాలలో కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్సవం ఆ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం సంఘంలోని ప్రమోషన్ పొందిన,వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాయిపల్లి యాకయ్య గౌడ్ , అడ్వకేట్ బండపల్లి వెంకన్న గౌడ్, 10వ తరగతిలో పదికి పది సాధించిన నాగపురి హింసిక గౌడ్, ఎల్ఐసి లో ఊడుగుల రాజ్ కుమార్ గౌడ్ లు ప్రతిభ పొందారు. దీంతో వారిని పురస్కారాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు గౌడ్,కంఠమహేశ్వర పరపతి సంఘం అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు గట్టు కమలాకర్ గౌడ్,కార్యదర్శి పెరుమాళ్ళ రవి గౌడ్. గౌరవ సలహాదారులు. మోడం వెంకన్న. బత్తిని సమ్మయ్య గౌడ్ . కొయ్యడ కుమారస్వామిగౌడ్. చిరగాని రమేష్ గౌడ్. కార్యవర్గ సభ్యులు పెద్దగాని నాగరాజు గౌడ్. ముత్యం వెంకన్న గౌడ్. మరియు కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## చెత్త చెదారం తొలగింపు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చెత్తాచెదారాన్ని ఆదివారం తొలగించారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ని ఇసుకదారి వద్దగల వైకుంఠధామం పక్కకు గ్రామంలోని చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ వారు వేసేవారు. దీంతో చెత్తాచెదారం కుప్పలు కుప్పలుగా పేరుక పోయింది. దీంతో ఆ ప్రాంతం నుండి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు. దుర్వాసన భరించలేక ఎన్నోమార్లు అధికారులకు తెలియజేయడం జరిగింది. దీంతో మండల అధికారులు డంపు యార్డును జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ ప్రక్కన గల సోలార్ కేంద్రం వద్ద డంపు యార్డును ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం నుండి ఇక్కడి చెత్తను డంపు యాడ్ కు గ్రామపంచాయతీ సిబ్బంది లారీల ద్వారా తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు . అలాగే పోచమ్మ కుంట వద్ద గల చెత్తాచెదారని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేకు మిల్లర్ల వినతి

**సుల్తానాబాద్, అక్టోబర్ 06( ది క్రైమ్ న్యూస్):** సిఎంఆర్ ధాన్యం దిగుమతి విషయములో మిల్లర్ల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సుల్తానాబాద్ రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయా రైస్ మిల్లుల యజమానులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ మిల్లర్ల అధ్యక్షుడు మాట్లాడుతూ.. సన్నరక ధాన్యం 67% అవుటన్ రానందున టెస్ట్ మిల్లింగ్ చేసి ఫైనల్ ఓ టి ఆర్ చేయాలని, సన్నధాన్యం రా రైస్ చేయుటకు 17 ఎంసి ధాన్యం సేకరిస్తే నిలువ ఉండక చెడు వాసన వస్తుందని కావున 14% ఎం సి ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయాలని, పాత బార్ధన్ ఎక్కువ డ్యామేజీ ఉండడం వలన తొమ్మిది రూపాయలకే మిల్లర్లకు ఇవ్వాలని లేదా వాపస్ తీసుకోవాలని లేనియెడల బియ్యం పురుగు వచ్చి పాసింగ్ కు ఇబ్బంది అవుతుందని, ప్రస్తుత పరిస్థితులలో మిల్లర్ల ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని దీంతో బ్యాంకులు బ్యాంకు గ్యారంటీ ఇవ్వరని దీంతో చేసేదేం లేక ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇచ్చే పరిస్థితిలో మిల్లర్లు లేరని అన్నారు. మిల్లులకు వచ్చే దాన్యం తప్పనిసరి పంపించాలని, ఏసీకే పాస్ అయిన తర్వాత బి ఆర్ ఐ చేసినచో మిల్లర్లకు సంబంధం ఉండకూడదని అలాగే రైస్ మిల్లుల అనేక సమస్యలు వివరించినట్లు ఆయన తెలిపారు.

# హిందూ సంఘటీత శక్తితోనే జాతి నిలబడుతుంది

### సమిష్టితత్వంలో పించడం వల్లే బానిసత్వం - జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** శౌర్య పరాక్రమమైన వ్యక్తులు ఉన్నప్పటికీ వందల సంవత్సరాలు బానిసత్వంలో బతకడం వెనక సమిష్టితత్వం లోపించడమే ప్రధాన కారణమని, దానినుండి దేశాప్రజలను సురక్షితంగా ఉంచడం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పనిచేస్తున్నదని జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రారంభిక్ శిక్ష వర్గ ముగింపు కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, హిందూ జాతి సంఘటీత శక్తి ద్వారా మాత్రమే దేశం మనుగడ సాధించ గలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందుకోసమే డాక్టర్ హెగ్డే వార్ వందేళ్ల క్రితమే ఆలోచన చేసి సంఘాన్ని స్థాపించారాని తెలిపారు. హిందూ సమాజం అనేక పండగలను చేసుకోవడం జరుగుతోందని, విజయాలను అందించే విజయదశమి ప్రత్యేకమైనదని అన్నారు. ప్రారంభిక్ వర్గ ముగింపు సందర్భగా శిక్షర్థులు చేసిన పద సంచలనం ఆకట్టుకుంది. ఆర్ఎస్ఎస్ ప్రత్యేక వాయిధ్యాలతో ప్రధాన వీధుల గుండా రూట్ మార్చ్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సర్ కార్యవాహ్ కొంపాల రాజన్న, మల్లోజుల కిషన్ జీ, గడ్డి రమేష్, రామగిరి శ్రీనివాస్, ప్రయకరావు నాగరాజు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పుట్ట సదయ్య, పల్లె సధానందం, పర్శ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, వియ్యంకార్ సాయి పాల్గొన్నారు.

## వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఆటో డ్రైవర్ల ఉపాధిని కోళ్లగొట్టిందని రాష్ట్ర ఆటో యూనియన్ల జే. ఏ. సీ అధ్యక్షులు మంద రవి కుమార్ ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్లకు కుటుంబ పోషణ బహు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ, 1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు మరణించిన 60 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ, 25 లక్షల చొప్పున పరిహారం అందజేయడంతో పాటు ఆ కుటుంబంలో ఒక్కరికి ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. రైతు బీమా మాదిరిగా.. ఏ కారణం చేతనైన చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ, 5 లక్షల బీమా సౌకర్యం వచ్చే విధంగా కల్పించాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ, 10 వేల ఫెన్షన్ సౌకర్యం కల్పించాలని, రూ, 10 వేలు ఉన్న ఆటో ఇన్స్యూరెన్స్ ను రూ, 1000 కి తగ్గించాలని, లైసెన్స్ కలిగివున్న ఆటో డ్రైవర్లకు 80 శాతం సబ్సిడీతో ఎలాంటి పూచికత్తు లేకుండా ప్రభుత్వమే ఆటోలు ఇప్పించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 8 లక్షల మంది ఆటో కార్మికులు ఉన్నారని, మా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు సంబంధించి 30 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించవద్దన్నారు. మళ్ళీ అధికారంలోకి కాంగ్రెస్ రావాలంటే మా ఓట్లు కూడ ఎంతో కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. లేని యెడల రాబోవు ఎన్నికల్లో ఆటో డ్రైవర్ల కుటుంబాలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నాయన్నారు. మహాలక్ష్మి పథకాన్ని తాము విమర్శిస్త లేమని ఆ పథకం పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశం లో.. తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జే. ఏ. సీ జిల్లా ఇంచార్జి కాశిపేట రాజయ్య,, కమాన్ పూర్ మండల జే. ఏ. సీ అధ్యక్షులు కందుల నర్సింగం, కమాన్ పూర్ గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నర్సయ్య, నాయకులు శంకరి కుమార స్వామి, కేశెట్టి రమేష్, బొడ్డు రవి, సంకిత సదయ్యలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తా

- పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి
- యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా
- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి
- జమ్మికుంట లో పట్టభద్రులతో సమావేశం



**జమ్మికుంట అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్) :** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలోని సాహితి జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు...ఓటరు నమోదు పై అవగాహన కల్పించారు రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని 4 ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు తన సొంత ఖర్చుతో ఒక వృత్తి నైపుణ్య కేంద్రం తో పాటు పోటీ పరీక్షలకు సిదమవుతూన్న వారికి ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీ కృషిచేస్తానని అన్నారు..చదువుకున్న ప్రతి–ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన పోరాడుతానని అన్నారు...రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ( కేజీబీవీ ) లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ (ఎం టి ఎస్ )అమలుచేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని ..వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు ,డిఏ పెంపు ,ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

### అర్హులైన ఫోటోగ్రాఫర్ లకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం



**సుల్తానాబాద్, అక్టోబర్ 06( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గంలోని ఫోటో వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని, అర్హులైన ఫోటోలు వీడియో గ్రాఫర్లు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం నరసయ్యపల్లిలోని విజయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఫోటో భవన్ నిర్మాణానికి త్వరలోనే నిధులను అందిస్తానని అన్నారు. నిరుపేద ఫోటోగ్రాఫర్లు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శశివర్ధన్, కోశాధికారి మేరుగు హరీష్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సిరి రవి మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రాఫర్స్ ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. ఫోటో,వీడియోగ్రాఫర్ లకు జిల్లా, రాష్ట్ర అసోసియేషన్ లు అండగా ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్లు అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫోటో భవన్ నిర్మాణానికి నిధులు అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహిమాల కేదార్ రెడ్డి, రాజేష్ రెడ్డి,అశోక్,ఉదయ్,ఫోటోఫామ్ అధినేత రేకులపల్లి సుష్మ శశాంక,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్,గౌరవ సలహాదారులు కుర్మ రమేష్ బాబు, గంధం రాజేష్, బీట్ల రమేష్,యెల్ల రాజు,సంపత్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు,సాయిరి మహేందర్, పెద్దన్న,కిషోర్,సతీష్,న్యాయ సలహాదారులు ఆవుల శివక్రిష్ణ, పలు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కోశాధికారిలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## కీర్తిశేషులు బర్ల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శ : మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు బర్ల శంకరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా బర్ల శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కీర్తిశేషులు బర్ల శంకరయ్య చిత్రపటానికి పూలతో నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాగుభూతి మాజీ సర్పంచ్ బుద్దర్తి బుచ్చయ్య వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రర్ రావు, రామయ్య పల్లి గ్రామ మాజీ కోఆప్షన్స్ సభ్యులు బావు కత్తెరసాల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి కమిటీకి రూ. 5116ల విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్ పల్లె



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో నెలకొలిపిన దుర్గాదేవి కమిటీకి సోమవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు విరాళం అందించారు. రూ5116/- విరాళం ను కమిటీ సభ్యులకు ఆమె అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. ఓసీపీ-1 లోని దుర్గ దేవి ఆలయంలో పూజలలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు.పూజారులు సౌమిత్రి కృష్ణమా చార్యులు,మునిగోటి.రాజేష్ లు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఉడుత శంకర్, స్థానిక నాయకులు కొప్పుల రవీందర్ రావు, సందేవేన కుమార్, ధర్మల.సాయి,జక్కుల చందన్,జక్కుల మహేష్,దాసరి సుమన్,కొండు వేణు,సింగరవేని రవి, ముడుసు వంశీ,మని ఆర్టిస్ట్, సల్పాల.చింటూ,చెల్కల ఆదిత్య, ధర్మల అరవింద్,ఉడుత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మేనేజర్లకు స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రాం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక నిమ్ శిక్షణా కేంద్రంలో సింగరేణి ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్లకు సోమవారం స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన 29 మంది ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్ సర్టిఫికెట్ హెూల్డర్స్ కు 21 రోజుల పాటు సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ట్రైనింగ్ లో భాగంగా వారికి అసస్మెంట్ టెస్ట్ యాజమాన్యం నిర్వహించింది. అందులో భాగంగా ప్రజెంటేషన్ స్కిల్స్ పై పిపిటి ద్వారా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించింది. ఇక ఈ కార్యక్రమం లో కార్పొరేట్ (ఐ అండ్ పిఎం) జనరల్ మేనేజర్ ఏ. రవికుమార్, ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ, హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య, పాల్గొని శిక్షణ పొందుతున్న వారి సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో గనులలో వివిధ పనులు నిర్వహించాల్సి ఉండగా అవసరాలను బట్టి, ప్రతి అభ్యర్థి తగిన సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని వృద్ధి చేసుకొని విధులు నిర్వహించవలసిన అవసరం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో డీజీఎం (నిమ్) ఎస్.డి.జె. హుస్సైనీ, డిజిఎం, ఐఎస్ఓ ఎస్ఎంటిసి జీ.వీ.ఎన్. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ టోర్నమెంట్



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ ఆధ్వర్యంలో అండర్ 15 ఇయర్స్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు విన్నర్ చందు మరియు రన్నర్ సమీర్ లకి బహుమతులు అందజేయడం జరిగింది. అధ్యక్షుడు సత్యపాల్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని స్ఫూర్తి గా తీసుకొని జీవితం లో మంచి విజయలను సాధించాలని మరియు మన ఉప్పల్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం లైబ్రరీ ఏర్పాటు చేస్తే విద్యార్థులు ఇంకా ఉన్నతమైన విద్య ను అభ్యసించడానికి వీలు ఉంటుంది అని గుర్తుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంను శివ,శ్రీకర్, ఆఫ్రోజ్,బద్రీ ,అనిల్, డివిలియర్స్,యూత్ వారు ముందుకు తీసుకెళ్లడం జరిగింది

## జై భారత్ హనుమాన్ అకాడ శిక్షణను ప్రారంభించిన ఎం ఎల్ ఏ రాజ్ ఠాకూర్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని హనుమాన్ నగర్ లో జై భారత్ హనుమాన్ అకాడ,వస్తాద్ లు మచ్చ శంకర్, యం డి జాఫర్ ఆధ్వర్యంలో గత 37 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. జై భారత్ హనుమాన్ అకాడ శిక్షణ ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, 29వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాల్వ లింగ స్వామి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకాడ కెప్టెన్లు సమ్మయ్య, శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, శ్రీనివాస్, రాజలింగు, రమేష్, నవీన్, క్రాంతి, బర్ల మల్లయ్య, గౌరేశ్, సందీప్ 50 మంది శిక్షార్థులు,పాతపల్లి ఎల్లయ్య, యుగేందర్, సింహాచలం, మాలెం మధు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం

### సింగరేణి ఉద్యోగులకు రూ. 796 కోట్ల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కుల్ని పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిథ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అని, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రణాళికలు రూపందిస్తున్నామని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా తాము దాపరికాలు చేయడంలేదని, వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల రూపాయల చెల్లింపు :సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయలను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్ ను ఈ రోజున ప్రజా భవన్ వేదికగా లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి గనుక సింగరేణి సంస్థ తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమలలోకి అడుగు పెట్టబోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు-ఉత్పాదకతపై అవగాహన :** సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు. కార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరాకు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురుంచి దృశ్య రూపంలో వివరించాలని తెలిపారు.

సింగరేణి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాను కూడా స్వయంగా కొత్త గనుల కోసం కేంద్రబొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం విషయంలో ఆకాశమే హద్దుగా పనిచేస్తామని ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు. త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పబోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల పరిమితి రూ. 8 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంపు :** రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుతం అమలు జరుపుతున్న సీ.పీఆర్ఎంఎస్ వైద్య సేవల పరిమితిని 8 లక్షల రూపాయలను 10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. వారి సొంత గృహాలకు స్థలాలు కేటాయింపుపై త్వరలో వివరాలు సేకరించి చర్చిస్తామన్నారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదలపై కూడా ఆలోచిస్తామని, తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నప్పటికీ తమ ప్రాంతంలో హైదరాబాద్ తరహా అత్యుత్తమ స్థాయి విద్యను అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి కార్మికులకే కాక ఇతరులకు కూడా విద్య, వైద్య సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేశామని, ఇక ముందు కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు. తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులను గుర్తించి వారికి బోనస్ ను అందిస్తున్నామని ఇది ఇకపై కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు శ్రీ కూనమనేని సాంబశివరావు, శ్రీ గడ్డం వినోద్, శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, శ్రీ ప్రేమ్ సాగర్ రావు, శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, శ్రీ కోరం కనకయ్య, డాక్టర్ మట్టా రాగమయి, శ్రీ గండ్ర సత్యనారాయణ రావు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్ టి యు సి) సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ శ్రీ బి.జనక్ ప్రసాద్, తదితరులు ప్రసంగిస్తూ సింగరేణి కార్మిక సంక్షేమానికి, సమీప గ్రామాల అభివృద్ధికి రిటైర్డ్ కార్మికుల సమస్యలపై పలు సూచనలు చేశారు. లాభాల వాటా టాపర్ శ్రీనివాస్ కు రూ. 3.24 లక్షల బోనస్ :సింగరేణి వ్యాప్తంగా అత్యధిక లాభాల వాటా పొందిన కార్మికులు అధికారులకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, చెక్కుల్ని ప్రదానం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్.డి.ఎల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆసం శ్రీనివాస్ 304 రోజులు పని చేసి రూ. 3 లక్షల 24 వేల 150 రూపాయల లాభాల వాటాను పొంది సింగరేణి టాపర్ గా నిలిచాడు. ఆ తర్వాత కార్మికులు జెస్సి రాజ్ రూ. 3 లక్షల పదివేలు, ఎ.శ్రీనివాస్ రూ. 3 లక్షలు, ఎం.తిరుపతి రూ. 3 లక్షల రూపాయల లాభాల వాటా పొందారు. అలాగే కొందరు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ సందర్భంగా 5000 రూపాయలు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ తక్షణమే వేతనాలు చెల్లించాలి

### - ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి రూ.ఐదు వేల లాభాల వాటాను చెల్లించాలి - టిసికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా పండగ సమీపిస్తున్న నేపథ్యంలో బిల్లులతో సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు చెల్లించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం (టిసికె ఎస్ )రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఓసి పి త్రి ఫేస్ టు లోని కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులతో సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు , ఇటీవల నిర్ణయించిన లాభాల వాటా చెల్లింపు కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అంచనా ప్రకారం సుమారు 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నట్లుగా తేలిందని వీరందరికీ గత ఆర్థిక సంవత్సరంలో 100 మాస్టర్లు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి రూ.5000ల
చొప్పున లాభాల వాటా ఈనెల 7వ తేదీన కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రాసకట్ల భాస్కర్, కమటం సందీప్, శ్రీకాంత్, బూడిద మహేందర్, పాషా కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడండి

### పాలస్తీనా (గాజా) పై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడులను ఆపాలి - న్యూడెమోక్రసీ,ఇఫ్టూ నేతలు కె. రాజన్న, ఐ. కృష్ణ




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పాలస్తీనా,(గాజా ) పై మారణ హెూమం మొదలై సోమవారం నాటికి సంవత్సరమైన సందర్భంగా దేశ, ప్రపంచవ్యాప్త నిరసన కార్యక్రమం లో భాగంగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద సోమవారం నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఐఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ లు మాట్లాడుతూ మధ్య ఆసియాలో పాలాస్తినా పై జరుగుతున్న యుద్ధంలో ఇప్పటికే 50 వేల మంది ప్రజలు చనిపోయారని అన్నారు . పిల్లలు ,స్త్రీలు లక్ష్యంగా చేసి గాజా ప్రాంతాన్ని స్మశాన భూమిగా మార్చిందనీ. పాలస్తినా కు మద్దతు నిస్తున్న సిరియా, ఇరాన్, ఎమెన్, లెబనాన్ తదితర దేశాలపై దాడులను కొనసాగిస్తున్నదన్నారు .అంతర్జాతీయ న్యాయ సూత్రాలను యుఎన్ఓ తీర్మానాలను అమలు చేయని ఇజ్రాయిల్ పై ఏ చర్యలు తీసుకొని ఇజ్రాయిల్ పై పాలస్తినా దాడులను ఖండించిన ఐక్యరాజ్యసమితి భద్రత మండలి ఆత్మరక్షణ కోసం హమాస్, హిస్బుల్లాదాడులను మాత్రంఖండిస్తుందన్నారు. భద్రతామండలి అగ్రరాజ్యాల జేబు సంస్థలుగా మారింది. ఈ స్థితిలో పాలాస్థినపై చేస్తున్న దాడులను ఆపాలనీ ,యుద్ధ విరమణ పాటించాలనీ ,అమెరికా , ఇజ్రాయిల్ యుధోన్మాద చర్యలను ఆపాలని కోరుతూ 2024 అక్టోబర్ 7న సోమవారం ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ప్రగతిశీల శక్తులు, సంస్థలు, లెఫ్ట్ పార్టీలు గా నిరసన దినం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు ఈ నరేష్, బి అశోక్, చిలుక శంకర్, కే మల్లేష్,మేరుగు చంద్రయ్య, కే లింగమూర్తి, ఎడ్ల రవికుమార్,సమ్మెట తిరుపతి, కే ఎల్లయ్య, ఈ మంగ,ఎన్ సీ బాబు, టీ రాజా కొమరయ్య, ఆర్ రాయమల్లు, నర్సయ్య, కాంపెల్లి మల్లేష్, శ్రీకాంత్, టీ సంపత్. తదితరులు పాల్గొన్నారు.




## చోద్యం చూస్తున్న అధికారులు - విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు దసరా పండుగే టార్గెట్

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కేంద్రానికి దూరంలో ఉన్నకమలాపూర్ లో మర్యం ఏరులై పారుతోంది. మండలం పరిధిలో ఆరు వైన్ షాపులు ఉన్నాయి. ఒక్కో వైన్ షాప్ నాలుగు గ్రామాల చొప్పున పంచుకొని దర్జాగా ఆటోలో మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఎమ్మార్పీ రేటు మీద క్యాటర్ కు రూ.20,ఆఫ్ కు రూ.40, ఫులకు రూ.100 అధికంగా తీసుకుని బెల్ట్ షాపులకు మందు సరఫరా చేస్తున్నారు. అలా తీసుకెళ్లిన మద్యాన్ని గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో ఎమ్మార్పీ కన్నా రూ. 30 అధికంగా తీసుకొని విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యుడిపై పెను భారం పడుతోంది. ఇక బీర్ల విషయానికి వస్తే ఒక్కో బీరుకు దాదాపు రూ.50 ఎక్కువగా వసూలు చేస్తున్నారు. కొన్ని సందర్భాలో బీర్లు పార్టేజ్ ఉంటే ఇక వారు చెప్పిందే రేటు అన్నట్లుగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఇలా వైన్ షాప్ సిండికేట్ దందా కమలాపూర్ మండలంలో విచ్చలవిడిగా కొనసాగుతోంది.

**చోద్యం చూస్తున్న అధికారులు..** వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా మర్యం చందా కొనసాగిస్తుంటే అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు. వైన్ షాపులు అధిక ధరలకు మద్యం విక్రయిస్తుంటే నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక గ్రామాల్లో సైతం బెల్ట్ షాపులపై నిత్యం దాడులు చేయాల్సిన అధికారులు ఎందుకు ఈ దందాను చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారో అర్థం. కావడం లేదని మహిళలు మండిపడుతున్నారు. జనాలను మద్యం మత్తులో ముంచేందుకు. పడరాని పాట్లు పడుతున్నారంటున్నారు.. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు తమవైపు కన్నెత్తి కూడా చూడకుండా సదరు వైన్ పాప్ యాజమానులు వారిని మామూళ్ల మత్తులో ముంచెత్తుతున్నారన్న ఆరోపణలు స్థానిక ప్రజలు నుంచి తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైన్, బెల్ట్ షాపుల ఉమ్మడి దందాను బద్దలు కొట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. వైన్ షాప్ ల అండతో బెల్ట్ షాప్ ల దందా మూడు ఫుల్లు.. ఆరు బీర్లు అన్నట్టుగా మారింది. దసరా పండుగ సీజన్ కావడంతో వైన్ షాపుల యజమానులు మద్యం బ్రాండ్లపై రేట్లు పెంచి బెల్ట్ షాపులకు అందిస్తే వారు మరింత ధర పెంచి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. అధిక కమీషన్ రావడంతో వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్లు సైతం బెల్టు షాపుల్లో అమ్ముతున్నారంటే ఈ దందా ఎంతలా కొనసాగుతుందో అర్థమవుతోంది. ప్రభుత్వ టార్గెట్ లను పూర్తి చేయడంతో పాటు అందిన కాడికి దండుకోవాలన్న లక్ష్యంతో వైన్ షాపులు యజమాన్యం బెల్ట్ షాపుల వ్యవస్థను ప్రోత్సహిస్తూ గ్రామాలను మద్యం మత్తులో ముంచుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని కూలీ, నాలీ పనులు చేసుకునే కుటుంబాలు మద్యం వ్యసనంతో ఆగమాగమవుతుంటే మద్యం అమ్ముతున్న వారు బిల్డింగుల మీద బిల్డింగులు కడుతున్నారు. ఒక్క సారి టెండర్ వస్తే చాలు జీవితకాలం కావాల్సినంత సంపాదించుకోవచ్చన్న ఉద్దేశ్యంతో వైన్ షాప్ యజమానులు అక్రమాలకు సైతం తెర తీస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతున్నారన్న విమర్శలున్నాయి.

**మద్యం దుకాణాలు. బెల్ట్ షాప్ లపై మరిన్ని ఆసక్తికరమైన కథనాలు రేపటి పత్రికలో...**

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న... ఇరుగురాల శ్రీనివాస్




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు -2024 సంవత్సరమునకు గాను ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్జీ-3 క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఇరుగురాల శ్రీనివాస్ అందుకున్నారు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 8వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమనియ న్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమ కారులకు కవులకు రచయితలకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేసారు. ఈ అవార్డుకు సహకరించిన కార్మిక సోదరులకు దళిత నాయకులు అడ్డాపురం చంద్రమౌళి కి ఇరుగురాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

## అమ్మవారికి ఎమ్మెల్యే సతీమణి పూజలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక గణేష్ నగర్ లోని దుర్గ భవాని మండపంలో సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. మండపం కమిటీ సభ్యులు చేపట్టిన ఉత్సవాల్లో ఉదయం చండి హెూమం, మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, కార్పొరేటర్ శంకర్ నాయక్ భక్త జనులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ హయాంలోనే దేశంలో ప్రశాంత వాతావరణం

### బిజెపి నేతలు కందుల సంధ్యారాణి, మెరుగు హనుమంతు గౌడ్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్న హయాంలోనే దేశంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొందని రామగుండం బిజెపీ నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా హాజరైన కందుల సంధ్యారాణి, మేర్గు హనుమంత్ గౌడ్ .గత పది సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో దేశంలో ప్రశాంత వాతావరణం నెలకొన్నదన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలముందు అగ్రగామి దేశంగా నిలబెట్టడం జరిగింది అన్నారు. కాగా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజేపి పార్టీ అవతరించిందని అన్నారు. రామగుండం నియోజకవర్గం లో ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని వారు కోరారు. మహిళలందరూ బతుకమ్మల సంబరాల్లో మునిగితేలుతున్నారని అక్కడ కూడా అంతే భక్తితో నమో నరేంద్ర మోడీ కి మద్దతుగా సభ్యత్వం చేయాలని కోరారు. ఈ సభ్యత్వం డ్రైవ్ మూడు రోజులు స్థానిక చౌరస్తాలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతుందని పేర్కొన్నారు తప్పకుండా చౌరస్తాకు వచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం జిల్లా ఇన్చార్జి క్యాతం వెంకటర మణ. ఎస్సీ మోర్చా ఇంచార్జి జక్కుల నరహరి జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య. గోపగాని నవీన్ గౌడ్. కొమ్ము గట్టయ్య. కోడూరి రమేష్ కొండపర్తి సంజీవ్. అందే రాజకుమార్. మామిడి వీరేశం. బుంగ మహేష్. జక్కుల ప్రవీణ్. మచ్చ విశ్వాస్. మాదాసి సుధాకర్. దివిటి శ్రీనివాస్ విశ్వనాధ్ కుంభాల రాజు. జక్కుల పద్మ పాల్గొన్నారు.

## కీర్తిశేషులు బర్ల శంకరయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు బర్ల శంకరయ్య పెద్దకర్మ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి కీర్తిశేషులు బర్ల శంకరయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు,మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి,రామగిరి మండల ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్, లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తొగరీ చంద్రయ్య, ఆరెల్లి కొమరయ్య గౌడ్, అరెల్లి మహేందర్ గౌడ్,రామగిరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం సేవలు అమోఘం

### -శాంతి భద్రతలు సేవా భావం -మీకు మీరే సాటి రారు ఎవ్వరు పోటీ - పలువురి ప్రశంసలు అందుకుంటున్న చర్ల సిఐ



**చర్ల,(ది క్రైమ్ న్యూస్)** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సేవా దృక్పథం కలిగిన పోలీస్ అధికారి ఒకరైతే, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే ప్రధానోపాధ్యాయుని తపన వెరసి వారి ఆశయం,ఆలోచన ఎవరిని ఆశించకుండా ఎవరిమీద ఆధారపడకుండా సామాజిక దృక్పథంతో ఆ గ్రామానికి చేసిన ఆ ఇరువురి సేవాభావాన్ని మండలంలో పలువురు ప్రశంసిస్తున్నారు. అదో ఛత్తీస్ ఘడ్ సరిహద్దు మారుమూల గిరిజన అటవీ గ్రామం. ఆ గ్రామానికి వెళ్లడానికి సరైన రహదారి లేదు చిన్నారులు చదువుకోవడానికి సరైన పాఠశాల భవనం లేదు. ఇది చర్ల మండలంలోని బోధనెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూరుగుపాడు గ్రామం. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సవలం వీరాస్వామి తమ పాఠశాల దుస్థితిని చర్ల సీఐ రాజు వర్మ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సీఐ పాఠశాలను సందర్శించి విద్యార్థులు పూరి గుడిసెలో పడుతున్న అవస్థలు చూసి గ్రామస్తులతో మాట్లాడి పాఠశాల నిర్మాణానికి నడుం బిగించారు. గతంలో ఈ గ్రామానికి రావాలన్నా ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వెళ్లాలన్నా నరకయాతన అనుభవించేవారు. ఈ సమస్య పాఠశాల ప్రధానోపాధ్యాయుల చొరవతో కొంత తీరినా,పూరిపాకలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు చూసి తన సొంత ఖర్చులతో గ్రామస్తుల సహకారంతో నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించుకోవడం ఒక శుభదినం అన్నారు. మావోయిస్టుల కార్యకలాపాలకు దూరంగా ఉంటూ తమ పిల్లల భవిష్యత్తు కోసం చర్ల పోలీసుల సహకారంతో పాఠశాల నిర్మాణానికి తోడ్పాటు అందించిన గ్రామస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయిని అభినందించారు. అలాగే అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామాలకు విద్యా వైద్యంతో పాటు రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. వీటితోపాటు ఎవరికైనా గ్రామంలో ఆరోగ్య సమస్యలు ఉన్న త్రాగునీటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి టి.సాయి మనోహర్,ఎస్సీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సిఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ దినోత్సవం

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ - అక్టోబర్ 9న హైదరాబాదులో జరిగే సదస్సును జయప్రదం చేయాలి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అక్టోబర్ 9న సదస్సును జయప్రదం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమం ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించికోగలమని తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 అక్టోబర్ 9న హైదరాబాదులో రెడ్ హిల్స్ లో ఉన్న మారుతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వేలాది మంది ఉద్యమకారుల సమక్షంలో ప్రజా గాయకుడు గద్దర్ మొదటి అధ్యక్షునిగా ఎన్నుకోబడి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే రాష్ట్ర సాధన సాధ్యమవుతుందని ఫ్రంట్ విస్తృత ప్రచారం చేసింది ఈ ఫ్రంట్ కు గద్దర్ తర్వాత ఆకుల భూమయ్య మరియు పులిమామిడి మద్దిలేటి అధ్యక్షులుగా పనిచేసి అమరులైనారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేశాడని,ప్రజాస్వామిక తెలంగాణ గురించి మాట్లాడినందుకు ప్రజా ఫ్రంట్ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించారని అన్నారు. పోడు భూముల సమస్యలు, విద్యా రంగా సమస్యలు, ప్రజారోగ్యం, నిరుద్యోగం, మహిళరంగా సమస్యలు, ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల సమస్యలు, ఓపెన్ కాస్ట్ వ్యతిరేక ఉద్యమాలు,దళితులు, ఆదివాసీలు, వెనకబడిన,మైనారిటీ వర్గాలపై దాడులు, బూటకపు ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నిర్మించిందని, సంఘం ఎదుగుదలని ఓర్వలేని కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా ఫ్రంట్(%పూఖీ%) సహా ఇతర ప్రజా సంఘాలపై నిషేధం విధించిందని అన్నారు. ప్రజల మద్దతుతో తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంస్థ 15 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ లక్ష్యాలు, భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై భవిష్యత్ కార్యాచరణ చర్చించడానికి 09 అక్టోబర్, 2024 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, భాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సదస్సు ను నిర్వహిస్తుందని, దీనికి సభాధ్యక్షులుగా రాచమోని నాగ భూషణ%శీ% , ప్రధాన వక్తలుగా పౌర హక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ కాసీం, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే పాల్గొంటున్నారని కావున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మిక, రైతు లు , రైతుకూలీలు విద్యార్థి, యువజన, మహిళలు పాల్గొని సదస్సు ను విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య,తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, గాండ్ల మల్లేశం,

పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాధన కుమారస్వామి, పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, నారా వినోద్, విప్లవ రచయితల ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్, బాలసాని రాజయ్య ,రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ముదిమాడుగుల మల్లన్న , రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎరుకల రాజన్న , దళిత లిభరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి, మార్వాడి సుదర్శన్, దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, రామిళ్ల బాపన్న ,తెలంగాణ రైతు కూలి పోరాట సమితి,పెద్దపల్లి జిల్లా కన్వీనర్ , వెల్తురు సదానందం తదితరులు పాల్గొన్నారు.



విటమిన్ సి.. ఆరోగ్యానికే కాదు.. చర్మానికి చాలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేస్తే మొటిమలు, మచ్చలతో పాటు చాలా సమస్యలు దూరం. మరి అలాంటి విటమిన్ సి సీరమ్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం. ముఖాన్ని మెరిపించే విటమిన్ సి సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేయండి.. చాలా మందికి ముఖంపై మొటిమలు, చ్చలు, పిగ్మంటేషన్, అన్‌ఈవెన్ స్కిన్ వంటి సమస్యలు ఉంటాయి. ఇవన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అందులో ఒకటి విటమిన్ సి సీరమ్ రాయడం. అయితే, దీనిని చాలా మంది కొంటుంటారు. ఇవి చాలా ఎక్స్‌పెన్సీవ్. అలా కాకుండా ఈ సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

# ముఖాన్ని మెరిపించే విటమిన్ సి సీరమ్



### కావాల్సిన పదార్థాలు

విటమిన్ సి క్యాప్సూల్ -4

తేనె -ఓ చెంచా

గ్లిజరిన్ - ఓ చెంచా

అలోవెరా జెల్ - ఓ చెంచా

**తయారీ విధానం..**

విటమిన్ సి ట్యాబ్లెట్స్ మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. వాటిని తీసుకుని మెత్తగా చేయాలి. ఓ గిన్నె తీసుకుని అందులో విటమిన్ సి ట్యాబ్లెట్స్ పొడి, తేనె, గ్లిజరిన్, అలొవేరా జెల్ వేసి బాగా కలపాలి. అంతే సీరమ్ రెడీ.



**బెనిఫిట్స్...** విటమిన్ సీ సీరమ్ అనేది స్కిన్ రొటీన్‌లో చాలా మంచిది. దీనిని రాయడం వల్ల నెమ్మదిగా చర్మంలోకి చర్మంలోకి చొచ్చుకుపోయి మొటిమలు, మచ్చలు, పిగ్మంటేషన్‌ని దూరం చేస్తుంది. దీనిని మాస్క్, ఫేస్ ప్యాక్‌ల్లో వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ కాంతివంతంగా మెరుస్తుంది.

**ఎలా అప్లై చేయాలి..**


ముందుగా ముఖాన్ని క్లీన్ చేశాక ఏదైనా టోనర్‌ని కొద్దిగా రాయండి. ఆ తర్వాత విటమిన్ సి సీరమ్ అప్లై రెండు నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి. పగటి పూట సీరమ్‌ని అప్లై చేసి మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ లోషన్ రాయండి. ఎందుకంటే బయటికి వెళ్ళినప్పుడు ఎండవల్ల రేడియేషన్ రాకుండా.

**రాత్రి వాడడం...** మీరు రాత్రి పూట సీరమ్ అప్లై చేయాలనుకుంటే ముందుగా ముఖాన్ని క్లీన్ చేసి సీరమ్ రాయండి. తర్వాత మాయిశ్చరైజర్ రాయండి. ఈ సీరమ్‌లో గ్లిజరిన్, తేనె ఉంటుంది. కాబట్టి కాస్తా జిగటగా అనిపిస్తుంది. కానీ, కచ్చితంగా మంచి రిజల్ట్స్ ఉంటాయి.

**సైడ్ ఎఫెక్ట్స్....** ఈ సీరమ్ వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా అని అనుకుంటారు. చాలా వరకూ దీని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ముందుగా ప్యాచ్ టెస్ట్ చేయండి. దీనిని మీరు ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి. తయారు చేసిన సీరమ్‌ని 15 రోజులు వాడుకోవచ్చు.




**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబం ధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్ర దించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# అవని

## హైపర్‌టెన్షన్ ఎన్ని రకాలో తెలుసా..?

హైపర్‌టెన్షన్.. ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటోన్న ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ధమనుల్లో రక్తం అధిక ఒత్తిడితో ప్రసరించడం, ఇతర అంశాల వల్ల అధిక రక్తపోటు తలెత్తే అవకాశం ఉంది. వయసు మీదపడడం, జన్యుపరమైన అంశాలు అధిక రక్తపోటుకు దారితీయొచ్చు. ఉప్పు అధికంగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వంటివి హైపర్‌టెన్షన్‌ను తీవ్రతరం చేస్తాయి. దీనివల్ల గుండె పోటు, కిడ్నీ సమస్యలు.. వంటి ప్రాణాంతక అనారోగ్యాల బారిన పడే ముప్పు ఎక్కువగా ఉంటుంది. బీపీ పెరిగితే.. తీవ్రమైన తలనొప్పి, ఛాతీ నొప్పి, తలతిరగడం, ఊపిరి ఆడకపోవడం, ఆందోళన, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపర్‌టెన్షన్‌లో రకాలు, స్టేజ్‌లు గురించి పరాస్ హెల్త్ గుర్గావ్‌లోని కార్డియాలజీ డైరెక్టర్ యూనిట్ హెడ్ డాక్టర్ అమిత్ భూషణ్ శర్మ మనకు వివరించారు.?




**హైపర్ టెన్షన్స్ రకాలు..**

ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్ అని కూడా అంటారు. ఇది చెడు ఆహార అలవాట్లు, సరైన జీవనశైలి పాటించకపో వడం, వయస్సు మీదపడటం, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల.. ప్రైమరీ హైపర్‌టెన్షన్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే.. కంట్రోల్‌లో ఉంటుంది.

**సెకండరీ హైపర్‌టెన్షన్...** సెకండరీ హైపర్ టెన్షన్ శరీరంలో కోలుకోలేని మార్పుల వల్ల వస్తుంది. ఈ హైపర్‌టెన్షన్‌ను మెడిసిన్ తీసు కోవడం, శస్త్రచికిత్స ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. ధమనుల సన్నబడటం, అడ్డుప డటం, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్, గ్రంథి సమస్యల కారణంగా సెకండరీ హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఉంది.?

**రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్...**

రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్ మందులతో కూడా నియంత్రిం చడం కష్టం. సెకండరీ హైపర్‌టెన్షన్ మాదిరి గానే, ఇది రావడానికి సరైన కారణాలు కూడా తెలియవు. కారణాన్ని గుర్తించిన తర్వాత, మెడిసిన్ ద్వారా విజయవంతంగా చికిత్స చేయవచ్చు.?

**ప్రాణాంతక రక్తపోటు...**

ఇది రక్తపోటు యొక్క అత్యంత తీవ్రమైన హైపర్‌టెన్షన్. దీని కారణంగా.. హైపర్‌టెన్షన్ పెరుగుతుంది. శరీరంలోని అవయవాలకు నష్టం జరుగు తుంది.

**ఐసోలేటెడ్ సిస్టోలిక్ హైపర్‌టెన్షన్..** వృద్ధులలో ఇది అత్యంత సాధారణంగా కనిపిస్తుంది. ధమనులు గట్టిపడటం వల్ల ఇది జరుగుతుంది.

**హైపర్‌టెన్షన్ స్టేజస్..** హైపర్‌టెన్షన్ కాలక్రమే ణా వ్యక్తికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఇది పెరిగే కొద్దా దశల వారీగా పురోగమిస్తుంది. హైపర్‌టెన్షన్ నాలుగు దశలలో ఉంటుంది..

**జనరల్..** ఈ దశలో, రక్తపోటు సాధారణంగా 120/80 mm Hg వద్ద ఉంటుంది. ఇలా ఉంటే వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం.

**ఎలివేటెడ్...** ఈ దశలో, సిస్టోలిక్ రక్తపోటు 120 నుంచి 129 mm Hgమధ్య ఉంటుంది. డయాస్టొలిక్ రక్తపోటు 80 mm Hg కంటే తక్కువగా ఉంటుంది. ఇది ప్రధానంగా అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహార ఎంపికల కారణంగా వస్తుంది. అయినప్ప టికీ.. బరువు కంట్రోల్‌లో ఉంచుకోవడం, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. రెగ్యులర్ చెకప్, ఒత్తిడి నిర్వహణ కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**స్టేజ్ 1..** ఈ స్టేజ్‌లో ఒక వ్యక్తి హైపర్‌టెన్షన్ రీడింగ్ 130-139 mm Hg లేదా 80-89 mm Hg ఉంటుంది. డాక్టర్స్ ఈ దశలో మందులను సిఫార్సు చేస్తారు. అయినప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, సోడియం తక్కువగా తీసుకోవడం, బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. ఇది కంట్రోల్‌లో ఉంటుంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# మార్కెట్

## ఐపీఓ ప్రతిపాదన విత్ డ్రా చేసుకున్న హీరో మోటార్స్




ఆటోమొబైల్ విడి భాగాల తయారీ సంస్థ హీరో మోటార్స్‌తన ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపింది. ఐపీఓకు అనుమతించాలని కోరుతూ సెబీ ముందు దాఖలు చేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) పత్రాలను ఈ నెల ఐదో తేదీ (శనివారం) ఉపసంహరించుకున్నది. పవన్ ముంజాల్ సోదరుడి కుమారుడు పంకజ్ ముంజాల్ సారధ్యంలోని హీరో మోటో కార్ప్ అనుబంధ సంస్థ హీరో మోటార్స్ గత ఆగస్టులో సెబీ ముందు ఐపీఓకు అనుమతి కోరుతూ డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసింది. రూ.500 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓకు వెళ్లాలని హీరో మోటార్స్ తొలుత నిర?యించింది. మరో రూ.400 కోట్ల విలువైన షేర్లు గల ఓపీ ముంజాల్ హెూల్డింగ్స్, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్, హీరో సైకిల్స్ వాటాను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించాలని యోచించారు. ప్రస్తుతం హీరో మోటార్స్ ప్రమోటర్లకు సంస్థలో 91.65 శాతం వాటా ఉంది. ఓపీ ముంజాల్ కు హీరో మోటార్స్ లో 71.75 శాతం వాటా, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్ కు 6.28 శాతం, హీరో సైకిల్స్ కు 2.03 శాతం వాటాలు ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఓపీ ముంజాల్ రూ.250 కోట్ల విలువైన షేర్లు, భాగ్యోదయ్ ఇన్వెస్ట్ మెంట్స్ అండ్ హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లు విక్రయించాలని భావించారు. టూ వీలర్స్ ప్రత్యేకించి బీఎండబ్ల్యూ, డుకాటీ, హార్లీ డేవిడ్సన్ వంటి గ్లోబల్ సంస్థలకు ఇంజిన్, ట్రాన్స్ మిషన్ కాంపొనెంట్లను హీరో మోటార్స్ అందిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో పవర్ ట్రైన్ సొల్యూషన్స్ ద్వారా 49 శాతం ఆదాయం, అల్లాయ్ అండ్ మెటాలిక్ (ఏ అండ్ ఎం) బిజినెస్ సెగ్మెంట్ ద్వారా 51 శాతం ఆదాయం సంపాదించింది. భారత్ నుంచి 59 శాతం రెవెన్యూ, యూరప్ దేశాల నుంచి 29 శాతం, అమెరికా నుంచి 8 శాతం రెవెన్యూ పొందింది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్

**ముంబై :** విస్తృత శ్రేణిలో అంతర్జాతీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న, భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, తమ బ్యాంక్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేసుకున్నట్లు ఈ రోజు వెల్లడించింది. సచిన్ టెండూల్కర్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం శ్రేష‌త విశ్వాసం వంటి ప్రధాన విలువలపై నిర్మించబడింది. సచిన్ యొక్క బ్రాండ్ గుర్తింపు పై ఆధారపడి, వేగవంతమైన వ ృద్ధి పథాన్ని అనుసరిస్తున్నందున, బ్యాంక్ ఆఫ్ బరోడా దాని పరివర్తన ప్రయాణం యొక్క తదుపరి దశను ముందుకు తీసుకువెళ్ళడానికి సిద్ధంగా ఉన్న వేళ, ఈ భాగస్వామ్యం సరైన సమయంలో వచ్చింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా సచిన్‌తో కలిసి తమ మొదటి ప్రచారంను "ప్లే ది మాస్టర్‌స్ట్రోక్" పేరుతో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రారంభించింది. లక్షలాది మంది విశ్వసించే మరియు శతాబ్దానికి పైగా వారసత్వం ఉన్న బ్యాంక్‌ను ఎంచుకోవడం ద్వారా తమ ఆర్థిక ఆకాంక్షలను సాకారం చేసుకోవడానికి, మాస్టర్‌స్ట్రోక్ ఆడమని మరియు పెద్ద స్కోర్ చేయమని ప్రచారం ప్రజలను ప్రోత్సహిస్తుంది. దేశం నలుమూలల నుండి అభిమానులను కలిగి ఉండటం మరియు భారతదేశం యొక్క వైవిధ్యమైన జనాభాను కారణంగా, బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క బ్రాండ్ అంబాసిడర్‌గా అన్ని బ్యాంక్ బ్రాండింగ్ ప్రచారాలు, వినియోగదారుల విద్య, ఆర్థిక అక్షరాస్యత మోసాల నివారణ మరియు కస్టమర్ , ఉద్యోగి అవగాహన కార్యక్రమాలలో సచిన్ పాల్గొంటారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రస్తుతం 17 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది మరియు గ్లోబల్ స్పోర్టింగ్ ఐకాన్‌గా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాండ్‌ను అంతర్జాతీయంగా విస్తరింప జేయటంలో సచిన్ సహాయపడతారు. ఈ భాగస్వామ్యం గురించి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ దేబదత్త చంద్ మాట్లాడుతూ "భారతదేశ క్రీడా దిగ్గజాలలో ఒకరైన సచిన్ టెండూల్కర్‌ను మా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసుకోవటాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా



గౌరవంగా భావిస్తుంది. సచిన్ తన చర్యల ద్వారా మనకు సూర్తేనిస్తూనే, ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలిచే గ్లోబల్ ఐకాన్ గా నిలుస్తుంటారు. అతను గ్రౌండ్ లోపల మరియు బయట తన అదుతేమైన కెరీర్ ద్వారా సూర్తేని కలిగించారు. తన అదుతేమైన కెరీర్ తో దేశానికి ఉత్సాహం తీసుకువచ్చినట్లుగానే, బ్యాంక్ ఆఫ్ బరోడా దేశవ్యాప్తంగా మిలియన్ల మందికి విశ్వసనీయ భాగస్వామిగా ఉంది, వారు తమ ఆర్థిక లక్ష్యాలు సాధించటంలో సహాయ పడుతుంది. నాయకత్వం, శ్రేష‌త, విశ్వాసం మరియు స్థిరత్వం యొక్క సూర్తేకి ప్రతీకగా సచిన్ నిలిస్తే, తరాలను మించిన వారసత్వం శతాబ్దపు సుదీర ప్రయాణంలో ప్రధానముగా ఏర్పరుచుకున్న విలువలతో బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుకు వెళ్తుంది. సచిన్‌తో భాగస్వామ్యం ఏర్పరుచుకోవటానికి మరియు ఈ అనుబంధానికి జీవం పోయడానికి మేము సంతోషిస్తున్నాము.." అని అన్నారు. ముఖ్యంగా ప్రీమియం సేవలను కోరుకునే ఖాతాదారుల కోసం రూపొందించిన ప్రత్యేకమైన సేవింగ్స్ బ్యాంక్ ఖాతా 'బిఓబి మాస్టర్‌స్ట్రోక్ సేవింగ్స్ ఖాతా'ను ప్రారంభించినట్లు బ్యాంక్ ప్రకటించింది. 'బిఓబి మాస్టర్‌స్ట్రోక్ సేవింగ్స్ ఖాతా', దాని ఉత్పత్తి నిర్మాణం మరియురూపకల్పనలో అత్యుత్తమ ఫీచర్‌లు, విశ్వసనీయత మరియు దీరకాలిక ఆర్థిక ప్రణాళికలను వివరిస్తుంది. బ్యాంక్, తమ ఉన్నత వర్గ ఖాతాదారుల కోసం ఆఫర్‌లను పెంపొందిస్తూ, బిఓబి మాస్టర్‌స్ట్రోక్ ఖాతా ఇప్పుడు విస్త ృత శ్రేణి ఫీచర్లు అందిస్తుంది. వీటిలో ఫ్లెక్సీ ఫిక్స్‌డ్ డిపాజిట్ సదుపాయం ద్వారా ఖాతా నిల్వలపై అధిక వడ్డీ రేటు, రిటైల్ లోన్‌లపై రాయితీ బిఓబి వరల్డ్ ఓపులెన్స్ వీసా ఇసొసేట్ డెబిట్ కార్డ్ (మెటల్ ఎడిషన్) మరియు జీవితకాల ఉచిత ఎటర్నా క్రెడిట్ కార్డ్‌లివంటి అనేక ఫీచర్లతో వస్తుంది. బిఓబి మాస్టర్‌స్ట్రోక్ ఖాతాదారులు ప్రాధాన్యత బ్యాంకింగ్/సంపద నిర్వహణ సంప్రదింపులు, అధిక నగదు ఉపసంహరణ పరిమితులు మరియు ఇతర ప్రత్యేక ప్రోత్సాహకాలను కూడా అందుకుంటారు. ఖాతాలో త్రైమాసిక సగటు బ్యాలెన్స్ రూ.10 లక్షలను ఖాతాదారులు నిర్వహించాలి. ఈ భాగస్వామ్యంపై తన ఆలోచనలను పంచుకున్న సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ , "నేను ఎప్పుడూ అభిమానించే బ్యాంక్ ఆఫ్ బరోడాతో భాగస్వామ్యం చేసుకోవడం నేను ఒక గౌరవం గా భావిస్తున్నాను. ఒక శతాబ్దం క్రితం నిరాడంబరమైన ప్రారంభం నుండి, నేడు శ్రేష‌త, సమగ్రత, ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృత సూత్రాలపై నిర్మించిన ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ గా బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదిగింది. ఈ విలువలు నన్ను ఆకట్టుకున్నాయి మరియు ఏ ప్రయత్నమైనా విజయానికి అవి కీలకమని నేను నమ్ముతు న్నాను. బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో, దేశవ్యాప్తంగా ఉన్న నా అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి నేను ఎదురుచూస్తున్నాను..." అని అన్నారు. "బ్యాంక్ ఆఫ్ బరోడాను తమ ప్రాధాన్య బ్యాంకింగ్ భాగస్వామిగా ఎంచుకో వడం ద్వారా దేశంలోని ప్రతి పౌరుడు "మాస్టర్‌స్ట్రోక్ ఆడాలని మా ఆకాంక్ష"

### గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024ని ప్రకటించిన

## ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్

**45 రోజుల పాటు అందుబాటులో వుండే ఆఫర్‌లో భాగంగా 100 మంది అద ృష్టవంతులు 1 గ్రాము బంగారు నాణెం పొందుతారు. ఐదుగురు అదృష్టవంతులైన కస్టమర్లకు 50గ్రా బంగారు నాణెం మరియు 10 గ్రా బంగారు నాణెం గెలుచుకునే అవకాశం ఉంది.**

**హైదరాబాద్:** దసరా, దీపావళి వంటి పండుగల సీజన్లో కస్టమర్లకు మరింత ఆనందం తీసుకురావటానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కొత్త ప్రమో షనల్ స్కీమ్ 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024'ని ప్రారంభించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి నవంబర్ 14, 2024 వరకు 45 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కరాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల లో అందుబాటులో ఉంటుంది.




ఈ ప్రాంతాలలో 100 మంది వినియోగ దారులు ప్రతిరోజూ 1- గ్రాము బంగారాన్ని గెలుచు కునే అవకాశాన్ని కలిగి ఉండటంతో పాటుగా బంపర్ డ్రాలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందు తారు. 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024 లో పాల్గొనాలనుకునే కస్టమర్లు ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క రెండు 1-లీటర్ పౌచ్లను కొను గోలు చేయాల్సి ఉంటుంది. వారు పోటీలో పాల్గొనటానికి ఈ దిగువ విధంగా చేయాల్సి ఉంటుంది:

- కొనుగోలుతో పాటుగా అందించిన కార్డు స్క్రాచ్ చేయడం.
- స్క్రాచ్ కార్డులోని QR కోడ్ని స్కాన్ చేయాల్సి ఉంటుంది.
- ప్రోగ్రామ్ మైక్రోసైట్లో వారి మొబైల్ నంబర్, పేరు, నగరం మరియు రాష్ట్రాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. వారి మొబైల్ నంబర్కు పంపబడిన ఓటీపీ ద్వారా వారి వివరాలను ధృవీకరించడం ప్రమోషనల్ స్కీమ్ వ్యవధిలో, ప్రతి రోజూ 100 మంది లక్కీ కస్టమర్లు గ్రాము బంగారు నాణెం పొందుతారు, విజేతలకు వాట్సాప్ సందేశాలు, ఎస్ యం ఎస్ లేదా ఫోన్ కాల్ల ద్వారా అది తెలియజేయబడుతుంది. విజేతల జాబితా ప్రతిరోజూ www.freedomconsumeroffer.com వెబ్ సైట్‌లో ప్రచురిం చబడుతుంది. ప్రమోషనల్ స్కీమ్ ముగిసే సమయానికి, ఐదు గురు అదృష్టవంతులైన విజేతలకు 50 గ్రాముల బంగారు నాణెం, 10 మంది విజేతలు 10 గ్రాముల బంగారు నాణెం అందుకుంటారు. పథకం ముగి సిన తర్వాత బంపర్ లక్కీ డ్రా విజేతలు ప్రకటించబడతారు మరియు విజే తల పేర్లు వెబ్ సైట్లో పోస్ట్ చేయబడతాయి. జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండి యా లిమిటెడ్, సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద, మా కస్టమర్లకు ఆరోగ్యకరమైన అవకాశాలను అందించటానికి మేము కట్టుబడి ఉన్నాము. పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి తోడ్పడే నూనెలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రేరేపించడం మా లక్ష్యం.

# గుండెకు మేలు చేసే ఆహారం

అప్పటిదాకా నచ్చిన రుచులన్నీ కడుపునిండా తిన్న వారికి ఏ డయాబెటిస్సో, గుండెజబ్బో, కొలెస్టరాలో వచ్చిందంటే పాపం! వారి బాధ చెప్పనలవి కాదు. ఎందుకంటే అటు నోరుకట్టుకో నూలేరు, ఇటు ఇష్టం వచ్చినవన్నీ తినడానికీ లేదు. అలాగని పూర్తిగా చప్పిడి తిండే తినమంటే మరీ నీరసించి పోతారు. ఇంతకీ మీరు చెప్పేదేమిటీ అనుకుంటున్నారా? కాస్త ఓపిక పట్టండి మరి! నోటికి రుచికరంగా ఉంటూనే, గుండెకు బలం చేకూరేలా, ఆరోగ్యానికి ఏమాత్రం హాని కలగకుండా కాపాడుకునేలా కొన్ని రకాలైన ఆహార పదార్థాలను సూచిస్తున్నారు వైద్యులూ, పోషకాహారనిపుణులూ. అవేమిటో తెలుసుకుందామా?

ఆకుపచ్చని కూరలు ముదురు ఆకుపచ్చగా ఉండే ఆకుకూరలన్నీ గుండెకు బలాన్నిఇస్తాయి. ముఖ్యంగా బచ్చలి కూర గుండెకు చాలా మంచిది. బచ్చలికూరతో పప్పు వండుకోవచ్చు. సెనగపప్పు వేసి పప్పు కూర చేసుకోవచ్చు. పచ్చడి కూడా చేసుకోవచ్చు. అయితే నూనె, ఉప్పు, కారం పరిమితంగానే వాడాలి. టొమాటల్లోని లైకోపిన్ వల్ల టొమాటోలలో ఉండే లైకోపిన్ అనే పోషకం గుండెకు చాలా మంచిది. టొమాటోలలో రక్తపోటును నియంత్రించే పొటాషియం కూడా ఉంటుంది. కాబట్టి పుల్లపుల్లగా, తియ తియ్యగా ఉండే టొమాటోలను విరివిగా తినచ్చు.

చేపలు తింటే చేపలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. సాల్మన్ ఫిష్ లాంటివి మరింత ఆరోగ్యకరం. గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువ. అందుకే వారానికి కనీసం రెండు సార్లయినా చేపలు తింటే మేలు అని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేస్తోంది.

స్ట్రా బెర్రీలతో స్ట్రా బెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక అధ్యయనంలో తేలింది.

డ్రై ఫ్రూట్స్ కిస్మిస్, బాదం, ఎండు ఖర్జూరం వంటి డ్రై ఫ్రూట్స్ గుప్పెడు తింటే గుండెకు చాలా మంచిది. అలాగే ద్రాక్షపండ్లు కూడా గుండెకు సత్తువనిస్తాయి. అయితే ద్రాక్షను రసం తీసి కాకుండా నేరుగా తినడం మేలు. ఎందుకంటే ద్రాక్షరసంలో చక్కెర కలుపుకోవడం అనివార్యం కదా!

డార్క్ చాక్లెట్లు తింటే డార్క్ చాక్లెట్లు గుండెకు మేలు. కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన డార్క్ చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు తగ్గడంతో పాటు రక్తం గడ్డకట్టకుండా ఉంటుంది. అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల మాత్రం గుండెకు మేలు చేకూరకపోగా ముప్పే. అలాగని డార్క్ చాక్లెట్లను కూడా మితిమీరి తినకూడదు.

గుండెకు మేలు చేసే 5 ఆహార పదార్థాలు



వేరుశెనగ గుండెకు వేరుశెనగ ఎంతో మంచిది. మంచి కొవ్వును కలిగి ఉన్న వేరుశెనగలో ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. అవి గుండె భేషుగ్గా ఉండటానికి సహకరిస్తాయి. అలాగే వేరుశెనగలో ఉండే ఖనిజాలు గుండె జబ్బులను తగ్గించడంలో సహాయపడతాయి.

నారింజ గుండె ఆరోగ్యానికి నారింజ పండు చాలా మంచిది. పొటాషియం అధికంగా ఉండే నారింజలో ఎలక్ట్రోలైట్ ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి అధికంగా ఉండే సిట్రస్ పండ్లు కూడా గుండె జబ్బులను నివారించడంలో తోడ్పడతాయి.

అవకాడో విటమిన్–ఈతో పాటు అనేక ఇతర పోషకాలు అవకాడోలో సమృద్ధిగా లభిస్తాయి. దీనికితోడు మోనో అన్ –శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండటం వల్ల ఈ పండు గుండెకు చాలా మంచిది. అవకాడోను రోజూ తినడం ద్వారా మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. అలాగే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. తద్వారా గుండెపోటుతో సహా గుండె సంబంధిత వ్యాధులు నుంచి బయటపడవచ్చు.

వాల్‌నట్స్ రోజూ క్రమం తప్పకుండా కాసిని వాల్‌నట్స్‌ను తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెట్టొచ్చు. అలాగే గుండె ఆరోగ్యంగా కూడా ఉంటుంది. ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంతోపాటు గుండె పనితీరును మెరుగుపరుస్తుంది.

ఓట్స్ ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు కలిగిన ఓట్స్ వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. ఓట్స్‌లో ఒమేగా 3 ఆమ్లాలు కూడా ఉన్నాయి, ఇవి గుండెకు చాలా ప్రయోజనకరం. ప్రతీ రోజూ ఓట్స్ తినడం గుండెకు ఆరోగ్యాన్నిస్తుంది.


నోట్: ఈ కథనం కేవలం ఆరోగ్యంపై అవగాహన కొరకు మాత్రమే! ఆరోగ్య సమస్యలను బట్టి వైద్యుడిని సంప్రదించిన తర్వాతే సరైన పరిష్కారం పొందవచ్చు.

# ఇంటిలోనూ రాక్షసులా?



స్త్రీ గడప దాటితే పదిలం కాదని పెద్దలు నూరిపోశారు. కాబోలు అని స్త్రీలు అనుకున్నారు. నేడు స్త్రీలు ఇంటిలోనే తీవ్ర అభద్రతను ఎదుర్కొంటున్నారని ఉదంతాలు చెబుతున్నాయి. 'మహిళలపై హింస–నివారణ చర్యల అంతర్జాతీయ దినం' సందర్భంగా ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన తాజా నివేదికలో ప్రపంచంలో ప్రతి 11 నిమిషాలకు ఒక స్త్రీ అయిన వారి చేతిలో ప్రాణాలు కోల్పోతోంది. అంటే గంటకు ఐదుగురు ఇంట్లోని వాళ్ల వల్ల చనిపోతున్నారు. ఇటీవల ఢిల్లీలో చోటు చేసుకున్న శ్రద్ధా వాకర్ హత్య ఇల్లు ఎంత ప్రమాదకరంగా ఉందో చెప్పింది. స్త్రీని సొంత ఆస్తిగా తాము దండించదగ్గ ప్రాణిగా మగవాడు భావించే వరకు ఈ హింస పోదు. విస్తృత చైతన్యం కోసం ప్రయత్నించడమే ఇప్పుడు చేయవలసిన పని. సామూహిక నిరసన దీనికి విరుగుడు. కుమార్తెను చంపి 'పరువు'ను నిలబెట్టుకున్నాననుకుంటాడు తండ్రి. భర్త భార్యను ముక్కలు ముక్కలు చేసి 'క్షణికావేశం'లో చేశానని వ్యాఖ్యానిస్తాడు. అన్నయ్యకు ఎప్పుడూ చెల్లెల్ని చెంపదెబ్బ కొట్టే హక్కు ఉంటుంది. బయట భయం వేస్తే స్త్రీలు ఇంట్లో వారికి చెప్పుకుని ధైర్యం పొందాలనుకుంటారు. ఇంట్లో వాళ్లే హింసాత్మకంగా మారితే ఆమె ఎవరితో చెప్పుకోవాలి?భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలకు 'అయిన వారి' బెడద ఎక్కువైందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక– అంటే రెండు రోజుల క్రితం నివేదిక తెలియచేస్తోంది. 2021 లో ప్రపంచవ్యాప్తంగా హత్యకు గురైన స్త్రీలు 81,000 మంది. వీరిలో 56 శాతం అంటే 45,000 మంది అయిన వారి (భర్త, తండ్రి, సోదరుడు, బంధువు, స్నేహితుడు) చేతిలో మృత్యువాత పడ్డారు. 'ఇది చాలా ఆందోళన కలిగించే విషయం' అని ఐక్యరాజ్య సమితి సర్వోన్నత ప్రతినిధి ఆంటోనియో గుట్రెస్ అన్నారు. 2021లో సహజ మరణం పొందే స్త్రీలు ఎలా ఉన్నా ప్రతి పదిమందిలో నలుగురు కేవలం ఉద్దేశపూర్వకంగా చంపబడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అలాంటి వాడు అల్లుడుగా వస్తే ఏమవుతుందో ఆలోచించారా? అసలు స్త్రీ మీద హింస ఎందుకు చేయాలి? అదీ మన కుటుంబ సభ్యురాలిపై ఎందుకు చేయాలి? దీనికి అనుమతి ఉందని పురుషుడు ఎందుకు అనుకోవాలి? భర్త భార్యను కొడుతూ ఉంటే 'వాడి పెళ్లాం... వాడు కొట్టుకుంటాడో కోసుకుంటాడో' అని ఇరుగు పొరుగువారు ఎందుకు అనుకోవాలి. ఇంకా ఎంతకాలం అనుకోవాలి. ఇంట్లో బాల్యంలో ఆడపిల్ల తప్పు చేస్తే ఇంటి మగపిల్లాణ్ణి పిలిచి 'నాలుగు తగిలించరా' అని చెప్పే తల్లులు, తండ్రులు ఆ నాలుగు తగిలించి మరో ఇంట్లో పెరిగినవాడు తమకు అల్లుడుగా వస్తే ఏమవుతుందో ఆలోచించారా? హింస ద్వారా స్త్రీని అదుపు చేయాలని పురుషుడు అనుకున్నంత కాలం ఇలాంటి ధోరణి కొనసాగుతూనే ఉంటుంది. కుటుంబంలో అందరూ కుటుంబ మర్యాదకు బాధ్యులే. కాని స్త్రీకి ఆ భారం ఎక్కువ ఉంచారు. ఆమె ఎప్పటికప్పుడు తన ప్రవర్తనతో, పరిమితం చేసుకున్న ఇష్టాలతో, అనుమతించిన మేరకు నడుచుకుంటూ కుటుంబ మర్యాద కాపాడాలి. 'మగాడికి ఎదురు తిరగడం' అంటే అంటే ఆమె జీవితం ఆమె పూర్తిగా జీవించడానికి వీల్లేదు. అలాంటి ప్రయత్నం 'మగాడికి ఎదురు తిరగడం'గా భావించబడుతుంది. 'మగాడికి ఎదురు తిరగడం' అంటే 'సమాజానికి ఎదురు తిరగడమే'. ఎందుకంటే సమాజం కూడా 'మగ స్వభావం' కలిగినదే. అందువల్ల మగాడు, సమాజం కలిసి స్త్రీకి 'బుద్ధి' చెప్పాలనుకుంటాయి. అంటే భౌతికంగా దండించాలనుకుంటాయి. మనిషి నాగరికం అయ్యాడనుకున్న ఇంత కాలం తర్వాత కూడా పురుషుడితోపాటు సమాన సంఖ్యలో ఉన్న ఒక జాతి జాతంతా హింసాయుత పీడనకు లోను కావడం విషాదం. ఇల్లు హింసకు ఆలవాలం కావడం పెను విషాదం. దీనిని మార్చాలి. పురుషులను సరిదిద్దడానికి స్త్రీలు నోరు తెరవాలి. చట్టాల మద్దతు తీసుకోవాలి. ధైర్యంగా తమపై హింసను ఎదిరించగలగాలి. మహిళలపై జరిగే హింస నశించాలని ఆశిద్దాం.

# బ్రష్ చేయడం కూడా మరిచిపోతున్నారా?



ఆధునిక జీవన శైలి వల్ల మతిమరుపు బాధితుల సంఖ్య ప్రతి ఏడాది పెరిగిపోతోంది. వయస్సు పెరుగుతున్న కొద్ది మతిమరుపు రావటం సహజంగా జరుగుతోంది. దీనినే అల్జీమర్స్ వ్యాధి అంటారు. ఆరోగ్య సంస్థల నివేదిక ప్రకారం ప్రతి 32 సెకన్లకు ఒకరు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జబ్బు సోకిన వారికి సహాయకులుగా ఉండేవారికి అవగాహన కల్పించటం కోసం 1983 నుంచి ప్రతి ఏడాది నవంబర్ నెలను అల్జీమర్స్ అవగాహన నెలగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక కథనం. నియంత్రణే తప్ప నివారణ లేని వ్యాధి.. ఇంటి నుంచి బయలుదేరిన వ్యక్తి కొంతదూరం వెళ్లాక ఇంటి అడ్రస్ మర్చిపోవడం, తన పేరు కూడా రోగి మర్చిపోయే స్థితికి చేరుకోవడం ఈ జబ్బు లక్షణం. ఆధునిక జీవనశైలి వల్ల ప్రతి విషయాన్ని కూడా స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్స్‌లో ఆన్‌లైన్‌లోనే వెతుకుతూ మెదడును ఏ మాత్రం వాడకుండా వదిలివేయడంతో వ్యాధి బారిన పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వ్యాధి వచ్చాక బాధపడటం కంటే రాకుండా ముందస్తుగా కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవటం చాలా ఉత్తమం. నియంత్రణే తప్పా నివారణ లేనిది ఈ వ్యాధి. వ్యాధి లక్షణాలు..అల్జీమర్స్ వ్యాధి సోకిన వారు తమ పేరు కూడా మర్చిపోతారు. బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లు మర్చిపోవడంతో పాటుగా వారిని గుర్తించటం కూడా కష్టమే. ఈ వ్యాధి ఎక్కువగా 60 సంవత్సరాలు దాటిన వారిలో వస్తోంది. నేడు 40 ఏళ్ల వారిలో కూడా వ్యాధి లక్షణాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. వ్యాధి రావటానికి కారణాలు ప్రపంచ వ్యాప్తంగా సుమారు 4.6 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. వ్యాధి రావడానికి జన్యుపరమైన కారణాలు, కుటుంబంలో ఒకరికి వ్యాధి ఉంటే వారసత్వంగా వచ్చే అవకాశం ఉంది. జీవనశైలిలో మార్పులు, నిద్రలేమి, ఒత్తిడికి గురవ్వడంతో పాటుగా బీపీ, షుగర్, గుండెజబ్బు వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితులు సైతం వ్యాధి బారిన పడుతున్నారు. రోజువారి పనులు సైతం మర్చిపోతారు.. వ్యాధిగ్రస్తులు రోజు వారి కార్యక్రమాలు మర్చిపోతారు. స్నానం చేయడం, బ్రష్ చేయడం, తిండితినటం కూడా మర్చిపోతారు. వస్తువులను ఎక్కడో పెట్టి ఆ విషయాన్ని మర్చిపోయి ఎవరో దొంగిలించినట్లుగా అనుమానించటం, చెప్పిన విషయాన్నే పదే పదే చెప్పడం, వస్తువుల పేర్లు మర్చిపోవడం, వాటిని ఏ విధంగా వినియోగించాలో, ఎందుకు కోసం వినియోగించాలో అనే అంశాలను సైతం మర్చిపోవడం రోగిలో కనిపిస్తాయి. ఇంటికి తాళాలు వేయడం, కూరలో ఉప్పువేయడం, పాలల్లో తోడు వేయటం వంటివి మర్చిపోవటం వ్యాధిగ్రస్తుల్లో కనిపిస్తాయి. జీజీహెచ్‌లో మెమరీ క్లినిక్.. అల్జీమర్స్ వ్యాధిగ్రస్తులకు జీజీహెచ్ న్యూరాలజీ ఓపీ వైద్య విభాగంలో మంగళ, గురు, శనివారాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి రోజూ 10 మంది బాధితులు చికిత్స పొందుతున్నారు. వ్యాధిని పెరగనీయకుండా చేయడం తప్పా పూర్తిగా తగ్గించేందుకు మందు లేదు. జిల్లాలో 25 మంది న్యూరాలజిస్టులు ఉండగా ప్రతి రోజూ ఒక్కొక్కరి వద్దకు ఇద్దరు అల్జీమర్స్ చికిత్స కోసం సంప్రదిస్తున్నారు.

# ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు



కొందరికి రెండు గంటలకోమాటు టీ తాగడం అలవాటు. అయితే మధుమేహం ఉన్నవారు పంచదార వేసిన టీ తాగకూడదు. కానీ టీ అలవాటు ఉన్నవారు టీకి బదులు పంచదార కలపని టీ కోసం ప్రయత్నిస్తుంటారు. అయితే ఉసిరి టీ తాగితే ఇటు టీ తాగాలన్న కోరిక తీరడం తోపాటు.. విటమిన్ సి, పీచుపదార్థం, క్యాల్షియం వంటివి శరీరానికి అందుతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఉసిరి టీని ఎలా తయారు చేసుకోవాలంటే... ?రెండు ఉసిరికాయలు, అరంగుళం అల్లం ముక్క తీసుకోవాలి ఈ రెండింటిని చిన్నచిన్న ముక్కలుగా కట్ చేయాలి. గ్లాసు నీళ్లు తీసుకుని స్టవ్‌పై పెట్టి గింజలు తీసేసిన ఉసిరి, అల్లం ముక్కలను దానిలో వేసి మరిగించాలి. ఇవి మరిగాక నీళ్లలో అరస్పూను దాల్చిన చెక్కపొడి వేసి స్టవ్ ఆపేసేయాలి.
ఈ నీళ్ల గిన్నెపై మూతపెట్టి ఐదునిమిషాలు పక్కన పెట్టుకోవాలి.
తరువాత వడగట్టి టీలా తాగాలి.
ఈ టీని రోజూ తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.
ఉసిరి, అల్లం తాజాగా అందుబాటులో లేనప్పుడు.. కప్పు నీళ్లను వేడిచేసి దానిలో స్పూను ఉసిరిపొడి, స్పూను సొంఠి పొడి, అరస్పూను దాల్చిన చెక్కపొడి వేసి కలపాలి.
ఈ నీళ్లపై మూతపెట్టి ఐదు నిమిషాలు మరిగించాలి.
నీళ్లు బాగా మరిగాక దించేసి తాగే వేడికి వచ్చాక వడకట్టకుండా నేరుగా తాగాలి.
దీనిని తాగడం వల్ల కొవ్వు తగ్గుతుందని.. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరమని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

**నోట్:** ఈ కథనం కేవలం ఆరోగ్యం మీద అవగాహన కోసం మాత్రమే! ఆరోగ్య సమస్యలను బట్టి వైద్యుడిని సంప్రదించిన తర్వాతే సరైన పరిష్కారం పొందవచ్చు.

# క్యాన్సర్ ఎవరికి రావొచ్చు



వైద్య విజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందినా ఇప్పటికీ కొన్ని వ్యాధులకు ఖచ్చితమైన పరిష్కారాన్ని కనుక్కోలేకపోతున్నాం. జీవితకాలాన్ని పొడిగించుకోగలిగిన మనిషి క్యాన్సర్‌కు ఆన్సర్ మాత్రం తెలుసుకోలేకపోతున్నాడు. క్యాన్సర్ అనగానే ఎన్నో సందేహాలు, భయాలు, అనుమానాలు వెంటాడుతుంటాయి. క్యాన్సర్‌పై అవగాహన కోసం అందరూ తెలుసుకోవాల్సిన విషయాలివి...

క్యాన్సర్ లక్షణాలు ఎలా ఉంటాయి?
క్యాన్సర్ లక్షణాలు ఆ వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి మారుతూ ఉంటాయి. వివిధ రకాల క్యాన్సర్‌లలో కనిపించే సాధారణ లక్షణాలు ఇవి... తీవ్రమైన అలసట. జ్వరం, రోగనిరోధక శక్తి తగ్గడం, ఆకలి తగ్గడం, వాంతులు, విరేచనాలు, అకారణంగా బరువు తగ్గడం, రక్తహీనత.

క్యాన్సర్ కణం శరీరంలో ఎక్కడైనా ఉందా అని ముందే తెలుసుకోవచ్చా?
శరీరం మొత్తంలో క్యాన్సర్ కణం ఎక్కడైనా ఉందా అని ముందే తెలుసుకోడానికి నిర్దిష్టమైన పరీక్ష అయితే లేదు. ఎందుకంటే ఏ అవయవానికి క్యాన్సర్ వచ్చిందని అనుమానిస్తే... దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, ఎఫ్ఎన్ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్–రే, సీటీ స్కాన్, ఎమ్మారై, పెట్ స్కాన్ ఇలా.. అవసరాన్ని బట్టి రకరకాల పరీక్షలు చేస్తుంటారు. ఒక్క సర్వైకల్ క్యాన్సర్‌ను మాత్రం పాప్‌స్మియర్ ద్వారా చాలా ముందుగా గుర్తించవచ్చు.

క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ లేదా?
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్)కు కారణం హెచ్‌పీవీ వైరస్ అని తెలుసు కాబట్టి ఇది రాకుండా అమ్మాయిలకు వ్యాక్సిన్ ఉంది. తొమ్మిదేళ్ల నుంచి పెళ్లికాని అమ్మాయిలందరూ (అంటే శృంగార జీవితం ప్రారంభం కాకముందుగా) ఈ వ్యాక్సిన్ తీసుకుంటే ఈ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. హెపటైటిస్–బి వ్యాక్సిన్ ద్వారా 50% – 60% కాలేయ క్యాన్సర్లను నివారించవచ్చు.

క్యాన్సర్ నివారణ మన చేతుల్లో లేదా?
సర్వైకల్ క్యాన్సర్‌కు తప్పితే మిగతా ఏ క్యాన్సర్‌కూ ఖచ్చితమైన కారణం తెలియదు కాబట్టి నివారణ మన చేతుల్లో లేనట్టే. అయితే పుష్కలంగా పీచు పదార్థాలు ఉండే ఆహారం, వ్యాయామం, కాలుష్యానికీ, రసాయనాలకూ దూరంగా ఉండటం, పొగతాగడం–ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, తరచూ ఇన్ఫెక్షన్స్ గురికాకుండా చూసుకోవడం ద్వారా వీలైనంతవరకు క్యాన్సర్‌ను నివారించుకోవచ్చు.

క్యాన్సర్స్ వంశపారంపర్యమా?
ఖచ్చితంగా చెప్పలేం గానీ... రక్తసంబంధీకుల్లో రొమ్ముక్యాన్సర్ ఉన్నప్పుడు... మిగతా వారితో పోలిస్తే... వీళ్లకువచ్చే ముప్పు ఎక్కువ. బీఆర్‌సీఏ–1, బీఆర్‌సీఏ–2 వంటి జీన్ మ్యూటేషన్ పరీక్షల ద్వారా రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పసిగట్టవచ్చు.

క్యాన్సర్‌ను కొంతమంది జయిస్తే మరికొందరు కొద్దిరోజుల్లోనే మరణిస్తారు. ఎందుకని?
ప్రతి మనిషి ప్రవర్తనలో తేడా ఉన్నట్లే, క్యాన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రవర్తిస్తూ ఉంటుంది. క్యాన్సర్‌ను జయించడం అన్న విషయం దాన్ని ఏ దశలో కనుక్కున్నాం, ఆ క్యాన్సర్ గడ్డకు త్వరగా పాకే గుణం ఉందా లేక సోకిన ప్రాంతానికే పరిమితమయ్యిందా అనే అంశాల మీద ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, చికిత్సప్రక్రియలూ ఆ విషయాల మీదే ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్‌ను జయించడంలో త్వరగా గుర్తించడంతో పాటు ఆ గడ్డ తాలూకు స్టేజ్, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం.

క్యాన్సర్‌కు వయోభేదం లేదా?
లేదు. ఏ వయసువారిలోనైనా కనిపించవచ్చు. అదృష్టవశాత్తు చిన్నపిల్లల్లో వచ్చే క్యాన్సర్స్ చాలావరకు పూర్తిగా నయం చేయగలిగేవే.

క్యాన్సర్‌ను అదుపులో మాత్రమే ఉంచగలమా? నయం చేయలేమా? చికిత్స సమయంలోనూ, ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?
క్యాన్సర్ చికిత్సతో వచ్చే దుష్ప్రభావాలను (సైడ్‌ఎఫెక్ట్స్‌ను) పరిశోధకులు కొంతవరకు తగ్గించగలిగారు గానీ ఇప్పటికీ అవి ఎంతోకొంత ఉన్నాయి. వైద్యుల సలహాలు పాటించడం, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే వైద్యకేంద్రంలోని అనుభవజ్ఞులైన డాక్టర్ దగ్గరికి వెళ్లడం, మనోధైర్యంతో యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండటం మంచిది. పథ్యాలు ఏవీ పాటించనక్కర్లేదు. మంచి పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. క్యాన్సర్ కణాలమీదే పనిచేసే కీమోథెరపీ, రేడియోథెరపీలతో పాటు ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో చేసే కీ–హోల్ సర్జరీలు కూడా నేడు క్యాన్సర్‌కు చేయగలుగుతున్నారు.
సర్జరీ చేశాక రేడియోథెరపీ, కీమో, హార్మోన్ థెరపీ వంటివి ఇచ్చినా లేదా థెరపీ తర్వాత సర్జరీ చేసినా చికిత్స అంతటితో ముగిసిందని అనుకోడానికి లేదు. క్రమం తప్పకుండా చెకప్స్‌కు వెళ్లడం, పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. మొదటి ఐదేళ్లలో వ్యాధి తిరగబెట్టకపోతే అది మళ్లీ వచ్చే అవకాశాలు తక్కువ. కొంతమందిలో పది, ఇరవై ఏళ్ల తర్వాత వ్యాధి వచ్చిన భాగంలో కాకుండా మరో అవయవంలో వచ్చిన సందర్భాలున్నాయి.
కాబట్టి క్యాన్సర్ అదుపులో ఉందంటారుగానీ పూర్తిగా నయమైంది అని చెప్పలేరు. ఒక రొమ్ములో క్యాన్సర్ వచ్చిన వారిలో మరో రొమ్ములోనూ వచ్చే అవకాశాలు ఎక్కువ. కొన్ని రకాల క్యాన్సర్‌లు శరీరంలోని ఒక అవయవం నుంచి ఇంకో అవయవానికి విస్తరించి, మిగతా భాగాలకు వ్యాపించి, ఇతర అవయవాలకూ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి వాటిని నిర్ధారణ చేసే పరీక్షలను చికిత్స ముగిశాక కూడా చేయించుకుంటూ ఉండాలి.


# మీ కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయా...?



సర్వేంద్రియానాం నయనం ప్రధానం... అన్ని అవయవాలు మంచిగా పనిచేస్తూ కంటి చూపు సరిగా లేకపోతే అదొక పెద్ద అడ్డంకి. అందుకే కళ్లు ఉంటేనే ఏదైనా... జీవితంలో ఏదో ఒక సందర్భంలో కళ్లకు ఏదో ఒక సమస్య ఎదురుకావచ్చు. కొన్ని చిన్న సమస్యలైతే, కొన్ని కంటి చూపును దెబ్బతీసేవీ ఉంటాయి. అందుకే వీటి గురించి తగినంత అవగాహన కలిగి ఉంటే కంటి చూపును పరిరక్షించుకోవచ్చు.
ఇప్పుడంతా కంప్యూటర్ల యుగం. కనుక నయనాలపై ఒత్తిడి (స్ట్రెయిన్) ఎక్కువైపోతోంది. ఎక్కువ దూరం పాటు లేదా ఎక్కువ సమయం పాటు డ్రైవింగ్ చేయడం కూడా కంటిపై ఒత్తిడి పెంచుతుంది. ఎందుకంటే, అన్నేసి గంటల పాటు విరామం లేకుండా చూస్తూ ఉండడం వల్ల కళ్లు బాగా అలసిపోతాయి. దాంతో వాటికి విశ్రాంతి అవసరం. కానీ, ఎంత మంది ఇలా విశ్రాంతి ఇస్తున్నారు...? చాలా తక్కువ మందే. ఎక్కువ మంది కళ్లు అలసిపోయినా సరే అదే పనిగా చూస్తూ, పనిచేస్తూనే ఉంటుంటారు. కానీ, కళ్లు అలసిపోయినప్పుడు వాటికి విశ్రాంతినివ్వడం అవసరం. ఈ సమస్య ఎదురైతే వైద్యుడిని సంప్రదించాలి. కళ్లు ఎర్రబారడం కంటి ఉపరితలం అంతా కూడా రక్తనాళాలతో నిండి ఉంటుంది. కళ్లు చిరాకుకు గురైనా లేక ఇన్ఫెక్షన్ బారిన పడినా ఈ రక్త నాళాల పరిమాణం పెరిగిపోతుంది. దాంతో కళ్లు ఎర్రబారినట్టు కనిపిస్తాయి. మరో ముఖ్య కారణం పైన చెప్పుకున్నట్టు కంటిపై ఒత్తిడి వల్ల కూడా కొన్ని సందర్భాల్లో రక్త నాళాల పరిమాణం పెరిగిపోయి కళ్లు ఎర్రబారతాయి. తగినంత నిద్ర లేకపోవడం, అలెర్జీలు, గాయాలకు గురైనా ఇలా జరుగుతుంది. కంజెంక్టివైటిస్ అనే మరో సమస్య వల్ల కూడా కళ్లు ఎర్రగా మారిపోవచ్చు. సూర్యకిరణాల తాకిడికి ఎక్కువగా ఏళ్ల పాటు గురైన వారిలోనూ ఈ సమస్య కనిపిస్తుంది. అందుకే సమస్య ఏంటన్నది నిర్ధారించుకునేందుకు వైద్యుల సాయం తీసుకోవడం మంచిది. రేచీకటి రాత్రి వేళ తక్కువ వెలుగున్న ప్రాంతాల్లో కొందరు కంటి చూపు పరంగా ఇబ్బంది పడుతుంటారు. మరీ దగ్గరకు వచ్చే వరకూ ఏమీ కనిపించవు. థియేటర్ లో దారి కనిపించకపోవడం కూడా ఈ కోవలోనిదే. ఇది రేచీకటి కావచ్చు. వాస్తవానికి ఇది మయోపియా (దూరం చూపు సమస్య) కావచ్చు. లేదా క్యాటరాక్ట్, కెరోకోనస్, విటమిన్ ఏ లోపం వల్ల ఈ సమస్య ఏర్పడి ఉండొచ్చు. వైద్యులే సమస్యను గుర్తించి చికిత్స ద్వారా సరిచేయగలరు. కొందరిలో పుట్టుకతోనే ఈ సమస్య ఉంటుంది. అలాగే, రెటీనాకు సంబంధించి మాక్యులర్ రీజెనరేటివ్ సమస్యకు చికిత్స లేదు. ఇటువంటి వారు తక్కువ వెలుగులో జాగ్రత్తగా మసలుకోవాల్సిందే. మెల్లకన్ను చూస్తున్న సమయంలో కళ్లు రెండూ ఒకే కోణంలో ఉండవు. ఈ సమస్యను మెల్లకన్నుగా పేర్కొంటారు. ఈ సమస్య దానంతట అదే పోదు. పైగా ఈ సమస్య ఉన్న వారి కళ్లు వారి కంట్రోల్ లో ఉండకుండా కదులుతుంటాయి. కంటి వైద్య నిపుణుడు (ఆప్తాల్ మాలజిస్ట్) ఈ సమస్యను సరిచేయగలరు. దీనికి చాలా చికిత్సలు ఉన్నాయి. విజన్ థెరపీ ద్వారా కళ్లను బలోపేతం చేస్తారు. సర్జరీ కూడా అవసరం పడొచ్చు.
కలర్ బ్లైండ్ నెస్ కొందరిలో కొన్ని రంగులు గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. రంగుల మధ్య భేదాన్ని చెప్పలేరు. ఎరుపు, ఆకుపచ్చ మధ్య తేడాలను గుర్తించలేని పరిస్థితి సాధారణంగా ఉంటుంది. కంట్లోని కలర్ సెల్స్ అచేతనంగా, పనిచేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సమస్య తీవ్రంగా ఉన్న వారికి ఆయా రంగులు కేవలం బూడిద రంగులోనే కనపడతాయి. ఈ సమస్య పుట్టుకతో రావచ్చు. లేదా కొన్ని రకాల ఔషధాలు, వ్యాధుల కారణంగానూ దీని బారిన పడొచ్చు. మహిళల్లో కంటే మగవారిలో ఈ సమస్య ఎక్కువ. పుట్టుకతో సమస్య ఉంటే దాన్ని సరిచేయలేరు. ఆ తర్వాత ఏర్పడిన వారికి కొన్ని రకాల గ్లాసెస్ ను సూచిస్తారు. యువెటిస్ కొన్ని రకాల వ్యాధుల కారణంగా కంటిలోపలి నల్లగుడ్డు వాపునకు దారితీస్తుంది. కంటి మధ్యలోని ఈ భాగం ఎన్నో రక్త నాణాల సమూహం. ఈ వ్యాధులు కంటి కణజాలాన్ని దెబ్బతీస్తాయి. దాంతో కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఎదురుకావచ్చు. ఏ వయసు వారికైనా ఇది రావచ్చు. వెంటనే తగ్గిపోవచ్చు లేదా దీర్ఘకాలం పాటు కొనసాగొచ్చు. ఎయిడ్స్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, అల్సరేటివ్ కొలైటిస్ ఎక్కువగా యువెటిస్ కు కారణం అవుతాయి. ఈ సమస్యలో కంటి చూపు మసకగా



మారిపోవడం, కళ్లు నొప్పిగా ఉండడం, ఎర్రబారడం వంటివి కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ఓ సారి వైద్యుణ్ణి సంప్రదించడం మంచిది. ఈ సమస్య వెంటనే తగ్గడం అన్నది ఏ తరహా యువెటిస్ అనే దానిపైనే ఆధారపడి ఉంటుంది.
ప్రెస్బియోపియా (హ్రస్వదృష్టి) దూరం చూపు మంచిగానే ఉన్నా కంటికి దగ్గరగా ఉన్న వాటిని చూడడంలో ఇబ్బంది ఈ సమస్యలో కనిపిస్తుంది. సాధారణంగా 40 సంవత్సరాల వయసులో ఇది రావడం సహజమే. చదివే సమయంలో పుస్తకాన్ని కంటికి కొంచెం దూరంగా ఉంచి చదవడం చేస్తుంటారు. హ్రస్వదృష్టి ఉందనడానికి సంకేతం ఇదే. రీడింగ్ గ్లాసెస్ వాడడం ద్వారా ఇబ్బందిని తొలగించుకోవచ్చు. కాంటాక్ట్ లెన్స్ లు, లాసిక్ తరహా సర్జరీలతోనూ పరిష్కారం పొందొచ్చు.
ఫ్లోటర్స్ చిన్న సైజులో చుక్కలు, మచ్చలు కంటి చుట్టూ కదులుతూ ఉంటాయి. బాగా వెలుగున్న చోట, మండే ఎండలో దీన్ని గుర్తించొచ్చు. ఇవి సహజమే. అయితే, ఒక్కోసారి తీవ్రమైన సమస్యలకు సంకేతాలుగా భావిస్తుంటారు. రెటీనల్ డీటాచ్ మెంట్ లో కంటి వెనుకనున్న రెటీనా పక్కకు జరగడం ఉంటుంది. ఇలా జరిగినప్పుడు లైట్ ఫ్లాషెస్ కూడా కనిపిస్తుంటాయి. నీడలు కూడా వెళుతున్నట్టు అనిపిస్తుంది. ఇలా తరచుగా చుక్కలు కనిపిస్తూ వాటి సంఖ్య కూడా పెరుగుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. డ్రై ఐస్ కళ్లు పొడిబారిపోవడం. తగినంత నీరు కళ్లలో ఉత్పత్తి కానప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. అరుదుగా ఇలా పొడిబారిపోవడం వల్ల కంటి చూపు నష్టపోయే ప్రమాదం ఉంటుంది. ప్రత్యేక ఐ డ్రాప్స్ ను వాడడం ద్వారా సమస్యను తొలగించుకోవచ్చు. న్యూట్రిషనల్ సప్లిమెంట్లను కూడా సూచిస్తారు. కళ్ల వెంట నీరు కంట్లో నీటి పరిమాణం తగ్గిపోవడం ఒక సమస్య అయితే, పెరిగిపోవడం కూడా సమస్యే. కాంతి, గాలి లేదా ఉష్ణోగ్రత విషయంలో సెన్సిటివ్ గా ఉండే వారిలో అధికంగా నీరు కారడం కనిపిస్తుంది. అందుకే బయటి అంశాల ప్రభావం కంటిపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీన్ని నివారించుకోవచ్చు. క్యాటరాక్ట్ కంట్లో ఉండే లెన్స్ ఆరోగ్యంగా ఉంటే అవి కెమెరా కళ్లలా ఉంటాయి. బయటి దృశ్యాల తాలూకు వెలుగు నేరుగా రెటీనాకు వెళ్లిపోవాలి. క్యాటరాక్ట్ సమస్యలో వెలుగు అంత సాఫీగా రెటీనాను చేరదు. దీంతో చూపులో స్పష్టత తగ్గుతుంది. రాత్రి సమయాల్లో బల్బ్ లను చూస్తున్నప్పుడు చుట్టూ వృత్తం మాదిరిగా కనిపిస్తుంది. క్యాటరాక్ట్ సమస్య ఒక్కసారిగా ఏర్పడదు. కొద్దికొద్దిగా డెవలప్ అవుతుంది. నొప్పి, ఎర్రబారడం, నీరు కారడం తరహా లక్షణాలేవీ ఉండవు. సర్జరీ ద్వారా పూర్తిగా తొలగిపోయే సమస్య ఇది. గ్లకోమా కంటి చూపును పూర్తిగా దెబ్బతీసే సమస్య ఇది. కంట్లో కొంత ఒత్తిడి అన్నది సహజంగా ఉంటుంది. రక్తపోటు మాదిరిగా అన్నమాట. అయితే ఈ కంట్లో ఒత్తిడి పెరిగిపోతే ఆప్టిక్ నెర్వ్ దెబ్బతింటుంది. ఈ పరిస్థితిని కల్పించే కొన్ని వ్యాధుల సమూహమే గ్లకోమా. ఈ సమస్య బారిన పడిన వారిలో తొలి నాళ్లలో ఎటువంటి లక్షణాలు బయటపడవు. అందుకే క్రమం తప్పకుండా ఆరు నెలలు లేదా ఏడాదికోసారి కంటి వైద్యుణ్ణి సంప్రదించడం అవసరం. కంటికి గాయం అయినా, కంట్లో రక్తనాళాలు బ్లాక్ అయినా, వాపుకు సంబంధించి సమస్యలున్నా గ్లకోమాకు దారితీయవచ్చు. కంట్లో ఒత్తిడిని నియంత్రణలో ఉంచేందుకు వైద్యులు ఐ డ్రాప్స్ ను సిఫారసు చేస్తారు. అయినా ఒత్తిడి కంట్రోల్ అవకపోతే సర్జరీ ద్వారా సరిచేస్తారు. రెటీనా సమస్యలుకంటి వెనుక భాగంలో అతి పల్చని పొరే రెటీనా. ఇది కణాల కలయికతో ఉంటుంది. కంటి ముందున్న దృశ్యాలను గ్రహించి వాటిని మెదడుకు పంపిస్తుంది. రెటీనాలో సమస్య ఏదైనా ఈ వ్యవస్థకు విఘాతం కలుగుతుంది. వయసు కారణంగా ఏర్పడే మాక్యులర్ డీజనరేషన్ తో రెటీనా కొంత భాగం క్షీణిస్తుంది. డయాబెటిక్ రెటినోపతితో రెటీనాకు సంబంధించిన రక్తనాళాలను దెబ్బతీయడం మరో కారణం. రెటీనా డీటాచ్ మెంట్ మరొకటి. తొలినాళ్లలో అయితే సమస్యను గుర్తిస్తే దాన్ని నియంత్రించి చూపును కాపాడొచ్చు. చేయి దాటిపోతే చూపును తిరిగి తెప్పించడం అసాధ్యం.కంజెంక్టివైటిస్ కంటి రెప్పల వెనుకనున్న కణజాలం వాచిపోతుంది. దీంతో ఎర్రబారడం, దురద, మంట, నీరు కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అన్ని వయసుల వారిలో ఇది రావచ్చు. ఇన్ఫెక్షన్, కెమికల్స్ కు ఇరిటేషన్ కు దారితీసేవాటికి గురైనప్పుడు, అలెర్జీల కారణంగా ఈ సమస్య ఎదురవుతుంది. తరచుగా చేతులను శుభ్రం చేసుకోవడం ద్వారా దీన్ని నివారించుకోవచ్చు. కార్నియా సమస్యలు కంటి ముందు భాగంలో డ్రోమ్ మాదిరిగా కనిపించే భాగమే కార్నియా. ఇన్ఫెక్షన్, వ్యాధులు, గాయాలు, హానికారకాలకు ఎక్స్ పోజ్ అయినా కార్నియా సమస్యలు ఎదురవుతాయి.
కళ్లు ఎర్రగా మారడం, నీరు కారడం, నొప్పి, చూపు తగ్గడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. ఐలిడ్ సమస్యలు కంటిని రక్షించేవి రెప్పలు. కంటిలోపల అంతటా నీటిని వ్యాపింపజేయడం, కంట్లోకి వెళ్లే వెలుగును పరిమితం చేయడం చేస్తుంది. నొప్పి, దురద, నీరు కారడం, కాంతిని చూడలేకపోవడం అన్నవి కంటిరెప్పల సమస్యల్లా అనుమానించొచ్చు. వైద్యులను సంప్రదిస్తే మందులు, కంటి రెప్పుల లోపలి భాగాలు శుభ్రం చేయడం చేస్తారు. వృద్ధాప్యంలో సమస్యలు వయసు పెరుగుతున్న కొద్దీ చూపు మందగిస్తుంటుంది. ఇది సహజం. ఈ సమయంలో కళ్లద్దాలు ధరిస్తే సరిపోతుంది. లాసిక్ తరహా సర్జరీని కూడా ఎంచుకోవచ్చు. ఈ సర్జరీలో చూపును చక్కదిద్దుతారు. మాక్యులర్ డీజనరేషన్, గ్లకోమా, క్యాటరాక్ట్ కారణంగా చూపులో సమస్యలు ఏర్పడతాయి. ఈ వయసులో చూపు మందగించడం సహజమే కదా అని ఉపేక్షించకూడదు. ఎందుకంటే ఉన్న కొద్ది చూపును కూడా కోల్పోవాల్సి రావచ్చు. కంటి అలెర్జీలు అలెర్జీ కారణంగా తరచూ తుమ్ములు, జలుబు, ముక్కు కారటం వంటి సమస్యలనే అనుకునేరు?. అలెర్జీలు కంటిపైనా ప్రభావం చూపిస్తాయి. అలెర్జీ కారణంగా కళ్లు ఎర్రబారడం, దురదగా ఉండడం, మంట, నీరు కారడం కనురెప్పలు వాచిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కంటికి వచ్చే అలెర్జీలను ఆక్యులర్ అలెర్జీ లేదా అలెర్జిక్ కంజెంక్టివైటిస్ గా పేర్కొంటారు. వీటి వల్ల కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఒక్కోసారి కళ్లకు ఇన్ఫెక్షన్ సోకినా ఈ తరహా లక్షణాలే కనిపిస్తాయి. అందుకే సమస్య ఏంటన్నది గుర్తించి, తగిన చికిత్స పొందేందుకు గాను కంటి వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం.
మన శరీరం కొన్ని రకాల వాతావరణం, వస్తువులకు అతిగా స్పందించడం వల్ల అలెర్జీలు ఏర్పడతాయి. ఈ సమయంలో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ కళ్లలో హిస్టామిన్, ఇతర పదార్థాలను విడుదల చేస్తుంది. దీని వల్ల కళ్లు దురదగా ఉండడం, ఎర్రబడడం, నీరు కారడం వంటి లక్షణాలు ఏర్పడతాయి. కంటికి ఏర్పడే అలెర్జీలను రెండు రకాలుగా చెబుతారు. సీజన్ వారీగా వచ్చేవి సాధారణ అలెర్జీలు. పెరెన్నియల్ అలెర్జీలు మరో రకం. సీజన్ వారీగా వచ్చే వాటి కారకాలు గాలి, గడ్డి, చెట్ల పుప్పొడి. పెరెన్నియల్ అలెర్జీలు ఎప్పుడైనా వచ్చేవి. దుమ్ము పురుగులు, పక్షి రెక్కలు, జంతువుల బొచ్చు, పెర్ ఫ్యూమ్, పొగ, క్లోరిన్, కాస్మెటిక్స్, కొన్ని రకాల మందులు, వాయు కాలుష్యకాలను కారకాలుగా చెప్పొచ్చు. వీటి వల్ల ఏడాది వ్యాప్తంగానూ కంటి అలెర్జీలతో బాధపడాల్సి రావచ్చు. వైద్యుల సూచనలతో కంటి అలెర్జీ కారకాలకు దూరంగా ఉండడం, సమస్యతో బాధపడుతుంటే కంటి డ్రాప్స్ వాడడం పరిష్కార మార్గాలు.



# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా

చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...
వీర్యవృద్ధి : రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.
మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :
యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీయువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి.
రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.
రోజా రేకుల కషాయం :
రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.
మనసుకు ప్రశాంతత :
రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.
నాజూకుతనానికి : రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.





# యుఫోరియాలో భూమిక కీలక పాత్ర

టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కాంపౌండ్ నుంచి కొత్త సినిమా వస్తుందని తెలిసిందే. యుఫోరియా టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ షార్ట్ టైటిల్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి చాలా కాలానికి ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. మళ్లీ 2 దశాబ్దాల తర్వాత కాంబినేషన్ రిపీట్ కాబోతుంది. ఒక్కడు డైరెక్టర్ గుణ్ శేఖర్, హీరోయిన్ భూమిక మరోసారి ఈ సినిమాకు కలిసి పనిచేస్తున్నారు. యుఫోరియాలో భూమిక కీలక పాత్రలో నటిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్టర్‌ను షేర్ చేస్తూ పరోక్షంగా ఈ విషయంపై హింట్ ఇచ్చేసిందని తెలుస్తుండగా.. భూమిక ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది సస్పెన్స్ నెలకొంది. భూమిక చివరగా అనుపమ్ పరమేశ్వరన్ లీడ్ రోల్ పోషించిన సినిమాలో నటించింది. గుణశేఖర్ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సరికొత్త కథాంశంతో యూత్ ఫుల్ సోషల్ డ్రామాగా సమకాలీన సామాజిక సమస్యల నేపథ్యంలో యుఫోరియా తెరకెక్కిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.




# 25న వస్తున్న పొట్టేల్ మూవీ

వకీల్‌సాబ్ ఫేం, టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, టీజర్‌లు తెగ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.




# సింగమ్ అగైన్ ట్రైలర్ విడుదల

అజయ్ దేవ్‌గణ్ హీరోగా రోహిత్ శెట్టి తెరకెక్కించిన చిత్రం 'సింగమ్ అగైన్'. అక్షయ్ కుమార్, రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, కరీనా కపూర్, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్లో రోహిత్ మార్క్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఆక్టటుకునేలా సాగింది. ఈ ఏడాది నవంబర్ ఈ సినిమా ఇది విడుదల కానుంది. బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి , అజయ్ దేవ్‌గణ్ కాంబోలో వస్తున్న ఈ తాజా చిత్రం సింగం అగైన్ బ్లాక్ బస్టర్ 'సింగం' ఫ్రాంచైజీకి బాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అజయ్ దేవ్‌గణ్ హీరోగా వచ్చిన ఈ సినిమాలు కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. ఇప్పుడు ఇదే సినిమాకు సీక్వెల్ రాబోతుంది. సింగం అగైన్ అంటూ వస్తున్న ఈ సినిమాలో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. కరీనా కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకుంది. రామాయణం బేస్డ్ చేసుకుని ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ మూవీలో దీపికా పదుకొనే, టైగర్ ష్రాఫ్, రణ్‌వీర్ సింగ్, అక్షయ్ కుమార్, అర్జున్ కపూర్, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.








# కరణ్ జోహార్, సంజయ్ లీలా భన్సాలి

## వీరిద్దరి సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలనుంది

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. కరణ్ జోహర్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటానని చెప్పారు.




# దసరాకు సై అంటున్న కొత్త చిత్రాలు

### రజనీకాంత్ వేట్టయాన్ మూవీ 10న విడుదల

### 11న రానున్న శ్రీను వైట్ల విశ్వం

దసరకు పలు సినిమాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా అంటే అటు తమిళంతో పాటు, ఇటు తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తారు. 'జైలర్' విజయం తర్వాత రజనీ నటిస్తున్న మరో యాక్షన్ డ్రామా చిత్రం 'వేట్టయాన్'. 'జై భీమ్' వంటి సోషల్ మెసేజ్ మూవీతో ప్రేక్షకులను అలరించిన టి.జె.జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 10న విడుదల కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. అనిరుధ్ సంగీతం అందించారు. పసందైన వినోదంతో పాటు అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 11న విడుదలవుతోంది. కావ్య థాపర్ కథానాయిక. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు చూస్తే.. కామెడీ, యాక్షన్ మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది. దసరా బరిలో 'మార్టిన్'తో అలరించనున్నారు ధ్రువ సర్జా . ఆయన హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ఎ.పి.అర్జున్ తెరకెక్కించారు. వైభవి శాండిల్య కథానాయిక. ఈ సినిమా అక్టోబరు 11న విడుదల కానుంది. 'ప్రేక్షకుడు ఎంత ఊహించుకుని వచ్చినా.. దానికంటే ఎక్కువగానే ఉంటుంది ఈ సినిమా. చాలా విరామం తర్వాత ఇలాంటి కమర్షియల్ సినిమా వస్తోంది' అని చిత్ర బృందం చెబుతోంది. అలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో వాసన్ బాలా తెరకెక్కించిన చిత్రం 'జిగ్రా'. ధర్మ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, ఎటర్నల్ ÷న్ ప్రొడక్షన్స్ సంస్థలు నిర్మించాయి. ఇది అక్టోబరు 11న థియేటర్లలోకి రానుంది. తెలుగులో ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా దగ్గుబాటి విడుదల చేస్తున్నారు. 'ఈ కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇట్టే కనెక్ట్ అయిపోతుంది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవింపుతో రూపొందిన చిత్రమిది. కచ్చితంగా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది. సుధీర్ బాబు కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఆర్ణ కథానాయిక. షాయాజీ షిండే కీలక పాత్రలో కనిపించనున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచడంతో అంచనాలు నెలకొన్నాయి. ఈ దసరాకి 'జనక అయితే గనక'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు నటుడు సుహాస్. సంకీర్తన కథానాయక. ఈ చిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సందీప్ బండ్ల దర్శకత్వం వహించారు. అక్టోబరు 12న ఈ మూవీ విడుదల కానుంది. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే చిత్రలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com